విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 24-06-2025 | సంపుటి : 11 | సంచిక : 147 | పేజీలు : 8 | వెల : రూ 3-00
కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# జగన్.. మూడు ముక్కలాటతో ఏపీకి రాజధాని లేకుండా చేశారు

## సీఎం చంద్రబాబు



అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు ముక్కలాటతో ఏపీకి రాజధాని లేకుండా చేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయిందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో స్వర్ణాంధ్ర విజన్- 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామని ఉద్ఘాటించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి ఎలా ఉంటుందో చూపించామని చెప్పారు. అన్నీ చేసేశామని చెప్పట్లేదని.. ఊహించిన దాని కంటే ఎక్కువగానే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఏపీలో అమలు చేశామని అన్నారు. సీఎం పదవి తనకు కొత్తకాదని నాలుగు సార్లు సీఎం అయ్యానని గుర్తుచేశారు. మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదని చెప్పారు. ఎన్ని ఇబ్బందులున్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటామని ఉద్ఘాటించారు. సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలని కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రాజధాని అమరావతిలోని సచివాలయం వెనుక భాగంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై "సుపరిపాలనలో తొలి అడుగు" పేరిట ఏడాది పాలనపై ఇవాళ(సోమవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సదస్సును చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురంధరేశ్వరి, లోకేష్ ప్రారంభించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీఎస్, ఉన్నతాధికారులు, హెచ్‌వోడీలు, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఆ తర్వాత రెండో ఏడాది లక్ష్యాలపై సమావేశంలో మాట్లాడారు. అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులతో తొలిసారి భిన్నంగా ఈ సమావేశం నిర్వహించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానుల ప్రకటనతో ఏపీ అభివృద్ధి కుంటుపడిందని సీఎం చంద్రబాబు అన్నారు. పోలవరం పూర్తయితే ఏపీకి నీటి సమస్య సమసిపోతుందని వెల్లడించారు. వైసీపీ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే నాలుగు సంతకాలు పెట్టానని గుర్తుచేశారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని ప్రకటించారు. వైసీపీ హయాంలో రెవెన్యూ రికార్డులను అస్తవ్యస్థం చేశారని ఆరోపించారు. 213 అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతున్నామని ఉద్ఘాటించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,400 కోట్లు సాయం చేశామని చెప్పారు. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తామని మాటిచ్చారు. పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.12,500 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. విశాఖపట్నం రైల్వేజోన్ పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. తల్లికి వందనం హామీని పూర్తిగా నిలబెట్టుకున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## రంగుల పిచ్చితో మొత్తం విద్యావ్యవస్థను జగన్ నాశనం చేశారు: లోకేశ్



అమరావతి: సుపరిపాలనలో తొలి అడుగు వేశామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. పాలనలో ప్రభుత్వ ఉద్యోగస్తుల సహకారం ఎంతో అవసరమని చెప్పారు. ప్రభుత్వ అధికారులు కూడా ప్రజలకు మరింత దగ్గర అవ్వాలని సూచించారు. చాలా సమస్యలతో ప్రజలు అధికారుల దగ్గరకు వస్తారని.. వారిని ఆప్యాయంగా పలకరించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని చెప్పారు. ఉద్యోగస్థులు తలుచుకుంటే స్వర్ణాంధ్ర ఖచ్చితంగా సాధ్యం అవుతుందని అన్నారు. గత వైసీపీ పాలకుల అహంకారం, అరాచకంతో 151సీట్లు 11కే పరిమితం అయ్యాయని.. ఈ విషయాన్ని కూటమి నేతలు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. రంగుల పిచ్చితో మొత్తం విద్యావ్యవస్థను వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాశనం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సుపరిపాలనలో తొలి అడుగు పేరిట' ఏడాది పాలనపై ఇవాళ(సోమవారం) ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లోకేష్ పాల్గొని మాట్లాడారు.

## ఇరాన్‌లో అణు స్థావరాలపై దాడి..

### భారత్‌కు పొంచి ఉన్న ముప్పు..

న్యూఢిల్లీ, జూన్ 23: ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఇరాన్‌లోని కీలక అణు స్థావరాలు.. ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌పై అమెరికా ఆదివారం వైమానిక దాడులు జరిపింది.



అయితే ఫోర్డ్ అణుకేంద్రంపై దాడి కారణంగా.. ఆ ప్రభావం భారత్‌తోపాటు పొరుగుదేశం పాకిస్థాన్‌పై ఉంటుందనే చర్చ జరుగుతోంది. అందుకు కారణం.. మధ్య ఆసియా నుంచి వీచే గాలులు.. భారత ఉప ఖండాన్ని ప్రభావితం చేస్తుంది. ఇంకాచెప్పాలంటే.. చెర్నోబిల్ విషాదం లేదా ఫుకుషిమా ప్రమాదం వలే దీని ప్రభావం ఉంటుందని అంటున్నారు. ఇరాన్ అణు కేంద్రాలపై దాడి జరిగితే రేడియోధార్మిక వ్యర్థాలు విడుదలవుతాయి. ఈ వ్యర్థాలు గాలితో కలిసి భారత్‌తో సహా మొత్తం ఆసియా ఖండానికి వ్యాపిస్తాయి. అసలు అయితే భారత్.. జెట్ స్ట్రీమ్, పశ్చిమ గాలుల మార్గంలో ఉంది. ఇందులో వ్యర్థాలు గాలితోపాటు ఇతర దేశాలకు వ్యాపిస్తాయి. ఈ విషపూరిత గాలి 140 కోట్లకు పైగా ప్రజలను నివసించే ప్రాంతాలను ప్రభావితం చేయనుంది. న్యూఢిల్లీ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సనా రెహ్మాన్ చెబుతున్న మాటల ప్రకారం.. జెట్ స్ట్రీమ్ అనేది ట్రోపోస్పియర్‌పై పొరల ద్వారా అడ్డంగా ప్రవహించే జియోస్ట్రోఫిక్ గాలి. ఇది సాధారణంగా 20 వేల నుంచి 50 వేల అడుగుల ఎత్తులో పశ్చిమం నుంచి తూర్పు వైపునకు వీస్తుంది.

## అమరావతిలో పలు సంస్థలకు భూ కేటాయింపులు

### గతంలో ఇచ్చిన సంస్థలకు అనుమతులు
### రెండు సంస్థలకు కేటాయింపులు రద్దు
### మంత్రివర్గ ఉపసంఘంలో పలుకీలక నిర్ణయాలు
### వివరాలు వెల్లడించిన మంత్రి నారాయణ

అమరావతి,జూన్ 23: మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో రాజధాని అమరావతి భూములకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి భూముపై 16 అంశాల అజెండాపై చర్చించి.. 12 అంశాలకు ఉప సంఘం ఓకే చెప్పింది. ఎయిర్ ఇండియా, అంబికా దర్బార్ బత్తికి ఇచ్చిన భూములపై సరైన స్పందన లేని కారణంగా వారిని రద్దు చేసినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. సచివాలయంలో మంత్రి నారాయణ నేతృత్వంలో ఈ సమాశేం



జరిగింది.. రాజధాని ప్రాంతంలో పలు సంస్థలకు భూకేటాయింపులపై ఈ సమావేశంలో చర్చించారు.. సమావేశానికి (మిగతా 7లో )

## అఖండగోదావరికి 26న శంకుస్థాపన

### టూరిజం మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

అమరావతి,జూన్ 23: కూటమి ప్రభుత్వం నేపథ్యంలో జూన్ 26న అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. చిరకాల వాంఛగా ఉన్న అఖండ గోదావరి ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను తాజాగా ఏపీ టూరిజం మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈనెల 26న అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షకావత్, ఎంపీ పురంధేశ్వరి పాల్గొన్నారని అయన తెలిపారు. అలాగే ఆయన మాట్లాడుతూ.. 127 సంవత్సరాల రాజమండ్రి హ్యావ్ లాక్ వంతెన పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. 97 కోట్ల 44 లక్షల రూపాయల అంచనాలతో అఖండ గోదావరి ప్రాజెక్టుకు సిద్ధం కానున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఈ ఏడాది ఏపీలో టూరిజం అభివృద్ధి 375 కోట్ల రూపాయల పనులు మంజూరు చేయించుకున్నామన్నారు. ఇకపోతే అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు ద్వారా రాజమహేంద్రవరం నగరం, గోదావరి పర్యాటక ప్రాంతాలకు కొత్త రానున్నాయి. రాష్ట్రాన్ని మరింత పర్యాటక ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.

## వైసిపివి దిగజారుడు రాజకీయాలు

### పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శన
### కారు కిందపడి సింగయ్య మృతి చెందినా స్పందన ఏదీ
### జగన్ తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత

అమరావతి,జూన్ 23 :వైసీపీని చూస్తుంటే రాజకీయాలు దిగజారిపోయాయన్న ఆవేదన కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. జగన్‌కు మానవత్వం లేదు.. హింసను ప్రేరేపిస్తున్నారని మండిపడ్డారు. సోమవారం ఏపీ సచివాలయంలో హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన సందర్భంగా జడ్‌ప్లస్ సెక్యూరిటీ కల్పించామని స్పష్టం చేశారు. పరామర్శకు వెళ్తూ జగన్ రోడ్‌షో చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అనిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉదయం పదిన్నరకు తాడేపల్లి నుంచి బయల్దేరిన జగన్.. సాయంత్రం 4 గంటలకు రెంటపాళ్ల చేరుకున్నారని తెలిపారు. జగన్ కావాలనే బలప్రదర్శన చేసుకుంటూ వెళ్లారని చెప్పుకొచ్చారు. జగన్ వాహనం కింద ఓ వ్యక్తి పడినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. దయ, జాలి లేకుండా అతడ్ని ముళ్ల పొదల్లో పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగయ్యను సమయానికి ఆస్పత్రికి తరలిస్తే బతికేవారని హోంమంత్రి అనిత అన్నారు. దళితుడు జగన్ కారు టైర్ కింద నలిగిపోయినా పట్టించుకోలేదని మండిపడ్డారు. జగన్‌కు రాజకీయ లబ్ది తప్పించి మనుషుల ప్రాణాలంటే లెక్క లేదా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో ఇద్దరు చనిపోయినా పర్యటన కొనసాగించారని ్÷ర్ అయ్యారు. బెట్టింగ్‌లో అప్పులపాలై చనిపోయిన వ్యక్తికి విగ్రహం పెట్టించారని చెప్పుకొచ్చారు. తన పర్యటనలో ఇద్దరు చనిపోయినా జగన్ రెడ్డి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జగన్‌కు ఇంకా సీఎం కుర్చీలో కూర్చోవాలనే దురాశ ఉందని చెప్పారు. జగన్ వాహనం కిందపడే సింగయ్య నలిగిపోయినట్లు వీడియో ఉందని అన్నారు. సింగయ్య మృతిని వైసీపీ నేతలు నిస్సిగ్గుగా సమర్థిస్తున్నారని..



చనిపోయింది తమ పార్టీ కార్యకర్తేగా అని కొంతమంది నేతలు అంటున్నారని తెలిపారు. జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన బు÷-లలెట్ ప్రూఫ్ వాహనంలో జగన్ ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. జగన్ కావాలనే విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు హోంమంత్రి అనిత.'నాయకులు అనే వారు ఎంతో బాధ్యతగా ఉండాలి. పరిస్థితులు జగన్ వచ్చాక ఇంతగా దిగజారిపోయాయా అనిపిస్తోంది. హింసను చేస్తూ దాన్ని జగన్ సమర్థించుకుంటున్నారు. పొదిలిలో వైసీపీ అరాచకం చూశాం...

## ఇంద్రకీలాద్రిపై పలు మార్పులు

### పార్కింగ్ ఏర్పాట్లపై మాస్టర్ ప్లాన్
### అన్న వితరణలో నాణ్యతకు పెద్దపీట
### దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

విజయవాడ,జూన్ 23:ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన శ్రీదుర్గావల్లేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల్లో కొన్ని మార్పులు చేపట్టబోతున్నామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. అందుకు సంబంధించిన అభివృద్ధి పనులు మరింత త్వరగా చేసేందుకు నగర మున్సిపల్ కమిషనర్‌తోపాటు ఎంపీ, ఎమ్మెల్యేలంతా కలిసి సమిష్టి నిర్ణయం తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సైతం ఇచ్చారన్నారు. అమ్మవారి ఆలయనికి వచ్చే భక్తుల పార్కింగ్ ఏర్పాట్లపై 2047 నాటికి మాస్టర్ ప్లాన్ ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు. భక్తులకు హోల్డింగ్ ఏరియా ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకున్నామని వివరించారు. అన్న వితరణలో పూర్తి క్వాలిటీ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే ప్రసాదాలు పూర్తి స్థాయి క్వాలిటీతో ఉండాలని నిర్ణయించామన్నారు. అదే విధంగా ఇంద్రకీలాద్రిపై చెట్లను పెంచే కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నట్లు వివరించారు. భక్తులు సేద తీరేందుకు ప్రత్యేకంగా బల్లలు సైతం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.కేశ ఖండనశాలలను ఏర్పాటును సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 28వ తేదీన మరోసారి సమావేశం కావాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సమావేశానికి పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, ఎండోమెంట్ కమిషనర్ హాజరవుతారన్నారు. ఇంజనీరింగ్ విభాగం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని.. వాటిపై అందరితో కలిసి చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అయితే ఆలయానికి చెందిన కొన్ని స్థలాలు వివాదాల్లో ఉన్నాయని వివరించారు. వాటిలో కొన్ని తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించినవి కాగా.. మరికొన్ని ఇరిగేషన్ శాఖకు సంబంధించినవని సోదాహరణగా తెలిపారు. వీటిపై జూన్ 28వ తేదీన జరగనున్న సమావేశంలో సమగ్రంగా చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. మాస్టర్ ఎ÷-లాన్ రాగానే అభివృద్ధి పనులు మరింత త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు. దసరా నవరాత్రులు అనంతరం కృష్ణ పుష్కరాలు నాటికి అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేశామని స్పష్టం చేశారు. మంత్రి వర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపడతామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# సంపాదకీయం

మంగళవారం 24-06-2025

## కోట్లు ఖర్చు చేస్తున్నా... ఫలితం శూన్యం

ప్రభుత్వ బడి పటిష్ఠత అంటే పిల్లలకు విద్యనందించడమే కాదు వారిని పేదరికం నుంచి దూరం చేయడం' అని అమర్త్యసేన్ ఉవాచ.ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తున్నట్లు ప్రభుత్వాలు ప్రకటిస్తున్నాయి. ఇందుకోసం దేశవ్యాప్తంగా వేలకోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. గత ఐదేళ్ల కాలంలో 20 రాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వారి సంఖ్య కోటి 30 లక్షలు తగ్గితే? ప్రైవేటు పాఠశాలల్లో చేరే వారి సంఖ్య ఓటీ 70 లక్షలకు పెరిగింది. అంటే ప్రభుత్వ విద్య ఎంతటి ప్రమాదంలో ఉందో తెలుసుకోవచ్చు. అయితే ఉచిత బస్సు ప్రయాణానికి మొగ్గు చూపుతున్న ప్రజలు.. ఉచిత పథకాలకు జై కొడుతున్న ప్రజలు.. ఉచిత విద్యకు మాత్రం ఆసక్తి చూపడం లేదు. ఇది అత్యంత ప్రమాదకరం. ప్రభుత్వ విద్యావ్యవస్థను ప్రమాదంలో పెట్టినట్టే.సాధారణంగా ప్రభుత్వ పాఠశాలల్ల ఉచితంగానే విద్య అందిస్తారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారు. శిక్షణ తీసుకొని, మంచి నైపుణ్యం గల వారే ఉపాధ్యాయులుగా ఎంపిక అవుతారు. మధ్యాహ్నం భోజన పథకం, స్కాలర్ షిప్స్, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు? ఇలా ఒక్కటేమిటి అన్ని అందిస్తారు. కానీ ఎందుకో మాత్రం ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు మొగ్గు చూపడం లేదు. కనీసం అటువైపుగా చూసేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. దీనిపై రకరకాల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా తల్లిదండ్రులు కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల వైపు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అక్కడ అయితే మంచి చదువు అందుతుందని వారి ఆశ. వారి భవిష్యత్తుకు గట్టి పునాదులు పడతాయి అన్నది ఒక అభిలాష.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు పెద్దపీట వేస్తుంటాయి. లక్షల కోట్లు ఖర్చు పెడుతుంటాయి. దేశవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ కోసం లక్షల కోట్లు ఖర్చు పెడుతోంది కేంద్రం. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్లో అయితే విద్యార్థుల చదువుకు ప్రోత్సహించేందుకు గత ఆరేళ్లుగా ప్రభుత్వమే నేరుగా నిధులు అందిస్తోంది. తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తుంది. అయితే ఇది ఒక్క ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు పరిమితం చేస్తే బాగుండేది. ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సైతం ఈ తరహా సాయం అందిస్తుండడం విశేషం. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మెరుగుపడుతున్నాయి. విద్యా బోధన అందుతోంది. అయినా సరే తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు వైపు ఆసక్తి చూపిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇలా ప్రైవేటు పాఠశాలల వైపు వెళ్లడంతో చాలా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను ఎత్తివేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. ఇకనైనా ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మరో వైపు పాఠశాలలు తెరిచి పది రోజులైంది. ఇప్పటి వరకు ఉపాధ్యాయులకు బోధన అప్పగించకుండా ఇతర కార్యక్రమాలను పాఠశాల విద్యాశాఖ కేటాయిస్తోంది. దీంతో బోధన కార్యక్రమంతో పాటు పాఠశాలల్లోని అడ్మిషన్లపై కూడా ఉపాధ్యాయులు దృష్టి సారించలేకపోతున్నారు. వేసవి సెలవులు అనంతరం ఈ నెల 12 నుంచి పాఠశాలలు పున:ప్రారంభమైన విషయం తెలిసిందే. తరగతి గదుల్లో ఉపాధ్యాయులను బోధన పనులకు పరిమితం చేయకుండా ఇతరవి అప్పగిస్తోంది. పాఠశాలలు తెరిచే నాటికి పూర్తి కావాల్సిన ఉపాధ్యాయుల బదిలీలను ఈ నెల 16వ తేదీ వరకు చేసింది. 17 నుంచి 19వ తేదీ వరకు ఎస్ఆర్, ఎల్పిసిల కోసం ఉపాధ్యాయులు ఎంఆర్సిలకు తిరగడం సరిపోయింది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం కోసం ఉపాధ్యాయులను ఉపయోగించింది. పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులతో రిజిస్ట్రేషన్ చేయించి నిర్దేశించుకున్న 2 కోట్ల లక్ష్యాన్ని చేరుకుంది. ఈ రిజిస్ట్రేషన్ కార్యక్రమమంతా ఉపాధ్యాయులే చేశారు. ఈ నెల 20న యోగా ట్రయల్, 21న యోగా నిర్వహించడంతో తరగతి గదుల్లో బోధించలేని పరిస్థితి నెలకొంది. ఈ నెల 23 నుంచి 28 వరకు ఆరు రోజులపాటు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను పాఠశాల విద్యాశాఖ నిర్వహించనుంది. ఆ తర్వాత లీడర్ షిప్‌తోపాటు మరికొన్ని శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనుంది. అనంతరం జులై 5న మెగా పేరెంట్ సమావేశాల కోసం ఉపాధ్యాయులను సన్నద్ధత చేయనుంది. వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాల్సిన బదిలీలు, శిక్షణ తరగతులను బడులు జరిగే సమయంలో నిర్వహిస్తూ జూన్ నెలలో ప్రభుత్వ పాఠశాలల్లో బోధనకు విద్యాశాఖ ఆటంకం కలిగిస్తోంది. ఇప్పటికే సుమారు 12 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమాలకు హాజరైతే ఇక్కడ బోధన జరిగే అవకాశం ఉండదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు విద్యాసంస్థల ఫీజు నియంత్రణ చట్టాన్ని రూపొందించాలనే సిఫార్సు కూడా ఉంది. గత బడ్జెట్ సమావేశాలలో ఈ చట్టం ప్రవేశపెడుతున్నట్లు కూడా ప్రచారం జరిగింది. ఏమైందో ఏమో కానీ ఈ బిల్లు చర్చకు రాలేదు. ప్రైవేటు విద్యా సంస్థలు పెట్టి రాజకీయాలలోకి వచ్చిన ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులుగా ఎన్నికై ప్రైవేటు విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకుంటున్న ఘనులు ఉన్న రాష్ట్రం మనది. అందుకే ఈ ఫీజులను నియంత్రించే సాహసం చేయరనే అభిప్రాయం కూడా ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వాలను శాసించే స్థాయికి వెళ్ళాయి!ప్రభుత్వ విద్యను పటిష్ఠం చేయడమే ఈ సమస్యలన్నీటికి పరిష్కారం. పరిస్థితి ఇలాగే కొనసాగితే కొంత కాలానికి ప్రభుత్వ బడులు చరిత్ర పుటల్లోనే మిగిలిపోయే ప్రమాదం ఉంది. విద్యా హక్కు చట్టం స్ఫూర్తితో ప్రభుత్వ విద్య పటిష్ఠం చేసేందుకు, ఫీజుల నియంత్రణ చట్టం అమలుకు ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# ఇరాన్ ప్రతీకారం షురూ...

న్యూఢిల్లీ, జూన్ 23, ఇరాన్ పలు దేశాలకు షాకిస్తూ హర్మూజ్ జలసంధి మూసివేతకు నిర్ణయం తీసుకుంది. ఇజ్రాయెల్ తో ఉద్రిక్తతల సమయంలో అనవసరంగా అమెరికా జోక్యం చేసుకుంది. ఇరాన్ లోని మూడు అణుస్తావరాలపై అమెరికా బీ2 స్పిరిట్ బాంబులతో దాడులు చేసింది. దాంతో ప్రపంచ మార్కెట్ కు ఎంతో కీలకమైన హర్మూజ్ జలసందని మూసివేతకు ఇరాన్ పార్లమెంటు నిర్ణయం తీసుకుంది. ఇరాన్ పార్లమెంటు జల సంధి మూసివేతకు ఆమోదం తెలిపినట్లు రిపోర్టులు వస్తున్నాయి. ఇజ్రాయెల్ తో తమ ఉద్రిక్తతల సమయంలో అమెరికా జోక్యం చేసుకోవడంతో, ఇతర దేశాల మద్దతు కూడగట్టేందుకు ఇరాన్ పార్లమెంట్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ ఈ నిర్ణయాన్ని ఎప్పుడు అమలు చేస్తుందా అని పలు దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ఈ జలమార్గంలో షిప్పింగ్ లేన్లు చాలా ఇరుకైనవి. ప్రతి దిశలో కేవలం 3 కి.మీ వెడల్పు మాత్రమే ఉంటాయి. అందువల్ల హర్మూజ్ జలసంధిపై తరచుగా మూసివేస్తామనే ప్రకటనలు వస్తుంటాయి. ఇరాన్, అరేబియా సముద్రంలో ముసాండం ద్వీపకల్పం మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జల సంధి హర్మూజ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా అవసరమయ్యే ముడి చమురులో 20 శాతం రవాణా అవుతుంది. ఈ జలసంది ద్వారా పలు దేశాలకు 2 కోట్ల బ్యారెళ్ల చమురు సరఫరా అవుతుంది.ఖతార్, ఇరాన్, సౌదీ అరేబియా, ఇరాక్, యుఎఇ, కువైట్ నుండి వచ్చే చమురు ఎగుమతుల్లో ఎక్కువ భాగం ఈ ఇరుకైన జలమార్గం ద్వారానే రవాణా అవుతుంది. గతంలో పశ్చిమ దేశాలు ప్రధానంగా అమెరికా, యూరప్ - పర్షియన్ గల్ఫ్ ఇంధన సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఇరాన్ పార్లమెంట్ తాజా నిర్ణయంతో చైనా, భారత్ లాంటి ఆసియా దేశాలు ఈ మూసివేత కారణంగా ఇబ్బందులు ఎదుర్కోనున్నాయి. భారతదేశానికి హర్మూజ్ జలసంధి చాలా ముఖ్యమైనది. మన దేశం దిగుమతి చేసుకుంటున్న మొత్తం దిగుమతి 5.5 మిలియన్ బ్యారెల్లలో రోజుకు 2 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు హర్మూజ్ జలసంధి ఇరుకైన జలమార్గం ద్వారానే రవాణా అవుతుంది. ఇదే సమయంలో భారత్ ప్రత్యామ్మాయ మార్గాలపై ఫోకస్ చేయనుందని మార్కెట్ విశ్లేషకులు తెలిపారు. రష్యా చమురు సూయజ్ కాలువ, కేప్ ఆఫ్ గుడ్ హోప్ లేదా పసిఫిక్ మహాసముద్రం ద్వారా ప్రవహించే హోర్ముజ్ జలసంధి ద్వారా వేరు చేయబడి ఉంటాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఇంధన సరఫరా మార్గం మూసివేయడంతో చమురు ధరలపై ప్రభావాన్ని చూపుతాయి. తాజా పరిణామాలు గమనిస్తే చమురు ధరలు బ్యారెల్‌కు వి80కి పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.భారత్ 90 శాతం ముడి చమురును విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. ప్రపంచ దేశాలకు ఈ జలసంధి ద్వారా 20 శాతం ముడి చమురు సరఫరా కాగా, భారత్ దిగుమతి చేసుకునే వాటాలో నలభై శాతం ఈ మార్గం ద్వారానే వస్తుంది. ప్రపంచ మార్కెట్ లో ఇది ప్రతికూల ప్రభావం చూపనుంది.భారత్ ఇంధన సరఫరా స్థిరంగా, సరిపడా ఉందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరి పౌరులకు హామీ ఇచ్చారు. కీలకమైన ప్రపంచ చమురు షిప్పింగ్ మార్గమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసే చర్యను ప్రకటించిన తర్వాత పూరి ఈ ప్రకటన చేశారు. రెండు వారాలుగా మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితిని నిశితంగా భారత్ గమనిస్తోంది. ఇంధన దిగుమతులకు ప్రత్యామ్నా య మార్గాలను అన్వేషిస్తోంది. చీ లో పెట్టిన ఒక పోస్ట్‌లో పూరి తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా సరఫరాలను వైవిధ్య పరిచాం. సరఫరాలలో ఎక్కువ భాగం ఇప్పుడు హోర్మూజ్ జలసంధి ద్వారా రావడం లేదు" అని పూరి చీ లో రాశారు."చమురు మార్కెటింగ్ కంపెనీలకు వారాలకు సరిపడా సరఫరాలు ఉన్నాయి. అనేక మార్గాల నుంచి ఇంధన సరఫరాలు అవుతోంది. మా పౌరులకు ఇంధన కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటాము" అని ఆయన అన్నారు.ఆదివారం అణు స్థావరాలు - ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లపై అమెరికా వైమానిక దాడుల తర్వాత హోర్మూజ్ జలసంధి మూసివేయడానికి ఇరాన్ పార్లమెంట్ ఆమోదించింది. హోర్మూజ్ జలసంధి, మధ్యప్రాచ్యం నుంచి వచ్చే చమురుకు ముఖ్యమైన రవాణా మార్గం. భారతదేశం మొత్తం దిగుమతి చేసుకునే 5.5 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురులో రోజుకు 2 మిలియన్ బ్యారెళ్ల (ఎజూట) ఈ మార్గం ద్వారా రవాణా అవుతుంది. అయితే, భారత్ భిన్నమైన వనరులు కలిగి ఉంది. రష్యన్ చమురు హోర్ముజ్ జలసంధి నుంచి కాకుండా సూయజ్ కాలువ, కేప్ ఆఫ్ గుడ్ హోప్ లేదా పసిఫిక్ మహాసముద్రం ద్వారా వస్తోంది. అమెరికా, పశ్చిమ ఆఫ్రికా, లాటిన్ అమెరికన్ ప్రవాహాలు బ్యాకప్ ఆప్షన్‌లుగా ఉన్నాయి. చమురు సంస్థలు సరిపడా సరఫరా కలిగి ఉంటూనే ఇంధన సరఫరాను పొందుతున్నాయి. జలసంధి మూసివేయడం వల్ల ప్రపంచంలోని చమురులో 20?25%, ప్రపంచ ఒౌఉ వాణిజ్యంలో 30% ప్రభావం పడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీని వలన చమురు ధరలు బ్యారెల్‌కు వి200?వి300 వరకు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని హెచ్చరిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోది ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌తో 45 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడారు. ఇటీవలి ఉద్రిక్తతలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చర్చలు, దౌత్యం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

# కవితకు మద్దతుగా బీసీ సంఘం



హైదరాబాద్, జూన్ 23, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేస్తున్న బీసీ ఉద్యమానికి ఎంపీ ఆర్ కృష్ణయ్య సంపూర్ణ మద్దతు ప్రకటించారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ సంయుక్తంగా జూలై 17న తలపెట్టిన రైల్ రోకో కార్యక్రమంతో సహా ప్రతీ కార్యక్రమానికి తాము అండగా ఉంటామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తెలిపారు. బీసీలంతా ఎమ్మెల్సీ కవిత ఉద్యమంలో భాగస్వాములు కావాలని కృష్ణయ్య పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కల్పించడానికి అసెంబ్లీ పాస్ చేసిన బిల్లును ఆమోదించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచడానికి చేపతుతున్న రైల్ రోకోకు మద్ధతివ్వాలని కవిత కోరారు. ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ... ఆర్ కృష్ణయ్య అనేక ప్రజాస్వామిక, సామాజిక ఉద్యమాలను నడిపించారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కోసం 2 సంవత్సరాలుగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల (కోసం పోరాటం చేసిన దానికి ఫలితంగా 2 బిల్లులను అసెంబ్లీ ఆమోదించిందని ఆమె గుర్తు చేశారు.రాజ్యాంగంలోని 243(డీ) ప్రకారం ఒక జీవో ఇచ్చి 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అవకాశం ఉన్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఆ పని చేయడం లేదు. పైగా ఆ నెపాన్ని మొత్తం రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వంపై తోసేసి రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికల్లోకి వెళ్లే ప్లాన్ చేయడం దారుణం. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల ప్రేమను మాటల్లో వరకే పరిమితం చేసింది. అవసరమైన చర్యలను చేతల్లో చూపించడం లేదు. తెలంగాణ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని లీకులు ఇస్తున్నారు. కనుక ప్రజా వ్యతిరేక విధానాన్ని కలిసికట్టుగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలంటే ప్రజా ఉద్యమాలే మార్గంగా కనిపిస్తున్నాయి. అందుకే రైల్ రోకో చేపడుతున్నాం. ఔర్ ఏక్ ధక్కా.. బీసీ బిల్లు పక్కా..' అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీ ఉద్యమ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ కవిత బీసీలకు అండగా నిలచి ఉద్యమం చేస్తున్నారు. కనుక బీసీలంతా కవిత చేపట్టనున్న ఉద్యమంలో పెద్ద ఎత్తున భాగస్వాములై మద్ధతగా నిలవాలి. తరతరలాలుగా అన్యాయం జరుగుతున్న బీసీల కోసం కవిత పోరాటం అభినందనీయం. ఎమ్మెల్సీ కవిత ఉద్యమం ఎవరి కోసం చేస్తున్నారు ? మన కోసం కనుక ఆమె చేస్తున్న ఉద్యమానికి మనమంతా అండగా ఉండాలి. ఈ ఉద్యమాన్ని బీసీలు భుజాన ఎత్తుకోకపోతే రేపు మనకు భవిష్యత్తు లేదు" అన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగం ఇచ్చింది, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లిస్తోందని ఆర్ కృష్ణయ్య ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న చిత్తశుద్ధి ఉంటే జీవో జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు తీరని ద్రోహం చేసినట్లు అన్నారు. ఇలాగ పోరాటం చేయకపోతే భవిష్యత్తులో బీసీల రిజర్వేషన్లు తగ్గిపోయే అవకాశం సైతం ఉందని హెచ్చరించారు. రిజర్వేషన్లు పెంచకపోతే బీసీలు తెలంగాణ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి, స్థానిక ఎన్నికలు జరపాలని, లేదంటే పెద్ద యుద్ధమే జరుగుతుందని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు.

# కేశవ్ రావు గాయబ్...?

హైదరాబాద్, జూన్ 23, మాజీ రాజ్యసభ సభ్యుడు కె. కేశవరావు కాంగ్రెస్ లో ఉన్నారా? లేరా? కేవలం కుమార్తె పదవి కోసమే ఆయన పార్టీ మారినట్లు కనపడుతుంది. ఉన్న రాజ్యసభ పదవి పోయింది. ఏదో కేబినెట్ హోదా పదవి ఇచ్చారు కానీ కేకే కు బీఆర్ఎస్ లో ఉన్నంత ప్రాధాన్యత లేదని స్పష్టంగా అర్థమయింది. కేవలం తన కుమార్తె మేయర్ పదవిని నిలబెట్టుకోవడం కోసమే కేకే పార్టీ మారినట్లు అర్థమవుతుంది. ఆయనకు ఈ వయసులో కావాల్సింది తనకు పదవులు కాదు. తన వారసులు రాజకీయంగా నిలదొక్కుకోవడమే. అందుకే రాజ్యసభ చాలా రోజులు పదవీ కాలం ఉన్నప్పటికీ రాజీనామా చేశారు. తర్వాత ఇప్పుడు కేకే కామ్ గానే ఉన్నారు. కుమార్తె మేయర్ పదవి మాత్రం క్షేమంగా ఉండటం ఒకరకంగా ఊరటఅయినప్పటికీ ఆయన చేసిన పని సరైనదేనా? అన్నది చర్చనీయాంశమైంది. జర్నలిస్టుగా ఉన్న కే కేశవరావు తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ లోనే ఎక్కువ కాలం గడిచింది. అనేక పదవులు కూడా పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, తర్వాత కొత్త రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత కూడా సామాజికవర్గం కోణంలో ఆయనకు రాజకీయంగా నాడు కాంగ్రెస్, ఆ తర్వాత బీఆర్ఎస్ లో మంచి ప్రిఫెరెన్స్ ఇచ్చారు. అయితే రాష్ట్ర విభజన తర్వాత కేకే బీఆర్ఎస్ లో చేరి కేసీఆర్ కు దగ్గరయ్యారు. . కేసీఆర్ కూడా కేకేకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. పార్టీలో ఉన్నతమైన స్థానాన్ని కల్పించారు. పార్టీలో కీలక పదవి అప్పగించడమే కాకుండా ముఖ్యమైన విషయాలను కేకేకు కేసీఆర్ అప్పగించేవారు. దీంతో పాటు పదేళ్ల పాటు బీఆర్ఎస్ లో ఉన్న కె. కేశవరావు రెండు సార్లు రాజ్యసభ స్థానాన్ని దక్కించుకున్నారు. కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడిగా మెలిగారు. మ్యానిఫేస్టో కమిటీ నుంచి పార్టీలో ప్రధాన బాధ్యతలను కూడా కేశవరావుకు కేసీఆర్ అప్పగించారు. పార్టీలో సెక్రటరీ జనరల్ ను చేశారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా కూడా వ్యవహరించారు. అలా అన్ని రకాలుగా కేసీఆర్ కేకేను అందలం ఎక్కించారు. అంతేకాదు జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగితే ఆయన కుమార్తె విజయలక్ష్మికి మేయర్ గా నియమించారు. అలాంటి కేశవరావు బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన వెంటనే జెండా మార్చేశారు. కారణం ఏదీ చెప్పకపోయినా, చెప్పలేనంత కారణాలు లేకపోయినా తప్పనిసరి పరిస్థితుల్లోనే కే కేశవరావు పార్టీ మారినట్లు నాడు స్పష్టంగా అర్థమయింది. ఎందుకంటే రాజ్యసభ పదవికి రాజీనామా చేసి పార్టీ మారాల్సిన అవసరం లేదు. కానీ కుమార్తె మేయర్ పదవి కోసమేనని అందరికీ అర్థమయింది. రాజ్యసభ పదవిని త్యాగం చేసినందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా కె.కేశవరావను ప్రభుత్వం నియమించింది. కేకేకు కేబినెట్ హోదాను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే రాజీనామా చేసిన రెండు రోజుల్లోనే కె.కేశవరావును నామినేటెడ్ పోస్టులో ప్రభుత్వం నియమించింది. కానీ కేకే పార్టీలో చేరిన నాటి నుంచి పెద్దగా యాక్టివ్ గా పార్టీలో కనిపించడం లేదు. అస్సలు కాంగ్రెస్ లో కేకే ఉన్నారా? అన్న అనుమానం కూడా కలుగుతుంది. గతంలో కాంగ్రెస్ లో ఉన్నప్పుడు తరచూ మీడియా ముందు కనిపించే కే కేశవరావు అసలు కెమెరాలవైపు కూడా చూడటం లేదు. ఆయన అనుకున్న లక్ష్యం కుమార్తె పదవిని కాపాడుకోవడమే. అది మాత్రం నెరవేరింది. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆయనను గుర్తించడం లేదన్నది వాస్తవం. ఇటీవల కేసీఆర్ ను పొగుడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఎటు వైపు తీసుకెళతాయన్న చర్చ జరుగుతుంది

# పహల్గామ్ దాడి...

## కీలక సమాచారం సేకరించిన ఎన్ ఐఏ

హైదరాబాద్, జూన్ 23, యావత్ దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన పహల్గామ్ ఉగ్రదాడి కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ కీలక పురోగతి సాధించింది. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుంది. బట్‌కోట్‌కు చెందిన పర్వేజ్ అహ్మద్ జోథర్, పహల్గామ్‌కు చెందిన బషీర్ అహ్మద్ జోథర్‌లను అరెస్టు చేసినట్లు ఎన్ఐఏ ప్రకటించింది. వారిద్దరు ఉగ్రవాదులకు ఆశ్రయంతో పాటు ఆహారం అందించారని, ప్రయాణానికి కూడా సహాయం చేసినట్లు గుర్తించారు.యావత్ దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన పహల్గామ్ ఉగ్రదాడి కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ కీలక పురోగతి సాధించింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారనే ఆరోపణలపై జాతీయ దర్యాప్తు సంస్థ ఇద్దరు స్థానికులను అరెస్టు చేసింది. బట్‌కోట్‌కు చెందిన పర్వేజ్ అహ్మద్ జోథర్, పహల్గామ్‌కు చెందిన బషీర్ అహ్మద్ జోథర్‌లను అరెస్టు చేసినట్లు ఎన్ఐఏ ప్రకటించింది. వారిద్దరు ఉగ్రవాదులకు ఆశ్రయంతో పాటు ఆహారం అందించారని, ప్రయాణానికి కూడా సహాయం చేసినట్లు గుర్తించారు.పహల్గామ్ దాడిలో ఇరవై ఆరు మంది మరణించగా, మరో 16 మంది గాయపడ్డారు. మే 7న, భారతదేశం ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది, పాకిస్తాన్ తోపాటు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసింది. ఆ తర్వాత రెండు దేశాల మధ్య మూడు రోజుల సైనిక ఘర్షణ జరిగింది.

ఈ నేపథ్యంలోనే పహల్గామ్ దాడికి పాల్పడ్డ టెర్రరిస్టులకు షెల్టర్ ఇచ్చినట్లు నిందితులు అంగీకరించారు. అటాక్ చేసిన ముగ్గురు టెర్రరిస్టుల పేర్లను కూడా అధికారులకు తెలిపారు. ఇద్దరు కలిసి ముగ్గురు టెర్రరిస్టులకు ఆశ్రయం ఇవ్వటమే కాకుండా దాడికి రోడ్ మ్యాప్ వేసి ఇచ్చినట్లు ఎన్ఐఏ నిర్ధారించింది. దాడి చేసిన వారికి లష్కరే తోయిబాతో సంబంధాలు ఉన్నట్లు ఎన్ఐఏ నిర్ధారించింది. 1967 నాటి చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టంలోని సెక్షన్ 19 కింద వీరిద్దరినీ అరెస్టు చేసిన ఔఎం కేసును మరింత దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మరిన్ని దర్యాప్తులు కొనసాగుతున్నాయని ఎన్ఐఏ ప్రతినిధి తెలిపారు.దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన ఈ దారుణ మారణకాండలో పాల్గొన్న ఉగ్రవాదుల జాడ కనిపెట్టేందుకు నిఘా వర్గాలు ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ఇప్పటికే పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశంలో అనేక చోట్ల పాకిస్థాన్‌కు ఏజెంట్లుగా పనిచేసిన చాలా మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. మన భారతదేశంలో ఉంటూ పాక్ కోసం పనిచేసిన ప్రముఖ యూట్యూబర్లను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇప్పుడు దాడికి కారకులైన ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించి అమానుష చర్యలకు సహకరించిన ఈ ఇద్దరిని విచారిస్తే.. మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని ఎన్ఐఏ అంచనా వేస్తుంది.

# పూజిత ఆత్మహత్య పై దర్యాప్తు ముమ్మరం

హైదరాబాద్,కేపి.హెచ్.బి పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహిత పూజిత (19) ఆత్మహత్య చేసుకున్న ఘటన పైన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. దీనిలో భాగంగా భర్త శీను ని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఇప్పటికే పూజిత మృతదేహానికి పోస్టుమార్టం పూర్తయిందని కూకట్ పల్లి ఏసిపి రవికిరణ్ రెడ్డి వెల్లడించారు. పూజితకు శీనుతో వివాహం జరిగి రెండున్నర నెలలు అవుతుందని తెలిపారు. దీనిలో భాగంగా కెపిహెచ్ బి ఈడబ్ల్యూఎస్ 1140 భార్యాభర్తలు ఇద్దరూ నివాసము ఉంటున్నారని శనివారం 9 గంటలకు సమయంలో పూజిత ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు ఉప్పాల్పడింది అని అన్నారు. అధిక కట్నం కోసం భర్త వేధిస్తుండడం పెళ్లి సమయంలో 11 లక్షల రూపాయల కట్నం ఇవ్వడంతో పాటు అదనంగా మరొక పది లక్షలు కావాలంటూ భార్యాభర్తల మధ్య గొడవలు జరగడంతోనే ఆత్మహత్యకు పాల్పడిందని ఏసిపి వెల్లడించారు. ఇప్పటికే మృతురాలి నానమ్మ భద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బి.ఎన్.ఎస్ సెక్షన్ 80 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని వెల్లడించారు

విజయ సారథి



# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక - ప్రధాన పార్టీల కసరత్తు...!

హైదరాబాద్, జూన్ 23, రాష్ట్రంలో మరోసారి ఉపఎన్నిక రాబోతుంది. ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతి చెందటంతో?.జూబ్లీహిల్స్ స్థానానికి బైపోల్ రానుంది. అయితే ఈ స్థానాన్ని తిరిగి నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ చూస్తుండగా? మరోవైపు కాంగ్రెస్, బీజేపీలు కూడా పాగా వేసే దిశగా కసరత్తు చేసే పనిలో పడుతున్నాయి.రాష్ట్రంలో మరోసారి ఉపఎన్నిక రాబోతుంది. ఇప్పటికే రాజకీయాలు రసవత్తరంగా సాగుతుండగా.. ఈ బైపోల్ తో మరో లెవల్ కి వెళ్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ సర్కార్ పై తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉందని బీఆర్ఎస్ చెబుతుంటే? అలాంటి పరిస్థితే లేదంటోంది కాంగ్రెస్. ఇదే టైమ్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లను టార్గెట్ చేస్తూ బీజేపీ నేతలు వాయిస్ పెంచుతున్నారు. ఇలాంటి పరిస్థితుల మధ్య గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎవరు పైచేయి సాధిస్తారనేది ఆసక్తికరంగా మారింది.2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి మాగంటి గోపినాథ్ విజయం సాధించారు. అయితే అనారోగ్యంతో ఆయన ఇటీవలే మృతి చెందారు. దీంతో ఈస్థానానికి ఉపఎన్నిక రావటం ఖాయమైపోయింది. రాబోయే రోజుల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంటుంది.జూబ్లీహిల్స్ స్థానానికి ఉపఎన్నిక రానున్న నేపథ్యంలో? ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు పోరుకు సిద్ధమయ్యే పనిలో పడుతున్నాయి. ముఖ్యంగా ఈ సిట్టింగ్ సీటును కాపాడుకోవటం బీఆర్ఎస్ పార్టీకి అతిపెద్ద సవాల్ గా మారనుంది. ఇందుకోసం ఆ పార్టీ అధినాయకత్వం? అప్పుడే కసరత్తు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. మాగంటి గోపినాథ్ భార్యకు టికెట్ ఇవ్వటమా..? లేక మరో నాయకుడిని తెరపైకి తీసుకురావటమా అనే విషయంపై మల్లగుల్లాలు పడుతోంది. పీజేఆర్ కుమారుడైన విష్ణువర్ధన్ రెడ్డితో పాటు రావుల శ్రీధర్ రెడ్డి పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి. అన్ని కోణాల్లో పరిశీలించి? అభ్యర్థి విషయంలో నిర్ణయం తీసుకోవాలని ఆ పార్టీ అధినాయకత్వం భావిస్తోంది.ఇక అధికార కాంగ్రెస్ పార్టీలోని పలువురు నేతలు అప్పుడే ఉపఎన్నికపై రియాక్ట్ అవుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన? అజహరుద్దీన్ మరోసారి బరిలో నిలిచే అవకాశం ఉంది. ఇదే విషయంపై తాజాగా మాట్లాడిన ఆయన? రానున్న ఉప ఎన్నికలో పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకే వస్తుందని.. తప్పకుండా విజయం సాధిస్తానని స్పష్టం చేశారు.ఇక ఇదే టికెట్ పై మరో నేత ఫిరోజ్ ఖాన్ కూడా ఆశలు పెంచుకుంటున్నారు. అజహరుద్దీన్ కు టికెట్ రాకపోతే?. తన పేరును పరిశీలించాలని కోరుతున్నారు. ఈసారి జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని చెబుతున్నారు. వీరిద్దరే కాకుండా మరికొంత మంది నేతలు కూడా ప్రయత్నాలు చేసే చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇక బీజేపీకి కూడా ఈ ఉపఎన్నిక ఛాలెంజ్ అనే చెప్పొచ్చు. గ్రేటర్ పరిధిలో ఆ పార్టీకి కార్పొరేటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో? జూబ్లీహిల్స్ లో జెండా ఎగరవేయాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన లంకెల దీపక్రెడ్డి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. వీరేకాకుండా కీర్తిరెడ్డి, డాక్టర్ పద్మ వీరపనేని పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఇక బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి కూడా పోటీపై ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.మూడు ప్రధాన పార్టీల పరిస్థితి ఇలా ఉంటే మరోవైపు ఎంఐఎం పోటీపై ఆసక్తి నెలకొంది. ఈ నియోజకవర్గంలో మైనార్టీల ఓట్లు ఎక్కువగానే ఉంటాయి. దీంతో సొంతంగా అభ్యర్థిని నిలుపుతుందా?? లేక అధికార కాంగ్రెస్ తో పొత్తుకు సిద్ధమంటుందా అనే చర్చ కూడా వినిపిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ఇక్కడ పోటీ చేయలేదు. మరీ ఈసారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది కూడా ఆసక్తికరంగా మారింది..!జూబ్లీహిల్స్నియోజకవర్గంలో మొత్తం 3,87,206 మంది ఓటర్లు ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో పోలింగ్ శాతం 47.49 నమోదైంది. ఈ నియోజకవర్గం నుంచి మాగంటి గోపీనాథ్ వరుసగా 3 పర్యాయాలు విజయం సాధించారు. 2023 ఎన్నికల్లో మాగంటి 80,549 ఓట్లు సాధించగా? సమీప కాంగ్రెస్ అభ్యర్థి అజాహరుద్దీన్కు 64,212 ఓట్లు దక్కాయి.

## కొంప ముంచుతున్న గ్రూప్ రాజకీయాలు

వరంగల్, జూన్ 23, కడియం శ్రీహరి అనుచరుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నదని.. వారు ఏకంగా ప్రభుత్వ భూములను ఆక్రమించి విక్రయిస్తున్నారని ఆరోపించారు. రాజయ్య ఆరోపణల తర్వాత గులాబీ పార్టీకి అనుకూలంగా పనిచేసే సోషల్ మీడియా హ్యాండిల్స్ లో జనగామ జిల్లాలోని స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యుడు కడియం శ్రీహరి అనుచరులు ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడ్డారని.. ఘన్ పూర్ ప్రాంతంలోని శివుని పెల్లి పరిధిలో సర్వే నెంబర్ లోని 46 లో ఉన్న 34 ఎకరాల భూమిని కడియం శ్రీహరి అనుచరులు కబ్జా చేశారని ఇటీవల మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఆరోపించారు. అంతేకాదు అధికారులకు సమాచారం కూడా అందించారురాజయ్య ఈ భూ వ్యవహారంపై విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. కడియం శ్రీహరి అనుచరుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నదని.. వారు ఏకంగా ప్రభుత్వ భూములను ఆక్రమించి విక్రయిస్తున్నారని ఆరోపించారు. రాజయ్య ఆరోపణల తర్వాత గులాబీ పార్టీకి అనుకూలంగా పనిచేసే సోషల్ మీడియా హ్యాండిల్స్ లో కడియం శ్రీహరి అనుచరుల భూ బాగోతంపై ఆధారాలతో సహా ప్రచారం చేశారు. అయితే ఈ వ్యవహారంపై ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించింది.. వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ కావడంతో.. ఆదివారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ సతీష్, సర్వేయర్ నరేష్ క్షేత్రస్థాయికి వెళ్లారు. సర్వే నెంబర్ 46 లో కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా కడియం శ్రీహరి అనుచరులుగా చెబుతున్న వ్యక్తులు ఏర్పాటుచేసిన రాతి స్తంభాలను తొలగించారు.. ఆ తర్వాత హద్దులను రెవెన్యూ ఇన్స్పెక్టర్ సతీష్, సర్వేయర్ నరేష్ పరిశీలించారు. ఈ సమయంలో కొంతమంది స్థిరాస్తి వ్యాపారులు అక్కడికి చేరుకున్నారు. అధికారులను నిలువరించే ప్రయత్నం చేశారు. అయితే వారు ఏమాత్రం తగ్గకుండా ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తోంది..ఇటీవల కాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలు పెరిగిపోయాయి. ముఖ్యంగా దేవాదాయ శాఖ మంత్రి సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్యే కొండా మురళి కొంతమంది ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అందులో కడియం శ్రీహరి కూడా ఉన్నారు. కడియం శ్రీవారి పై మురళి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అక్రమాలకు పాల్పడుతున్నాడని, అన్యాయాలు చేస్తున్నాడని ఆయనపై విమర్శలు చేశారు. ఈ విమర్శలు చేసిన రెండు రోజుల్లోనే కడియం శ్రీహరి అనుచరుల భూ వ్యవహారం వెలుగులోకి రావడం విశేషం. అంతేకాదు ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులపై ప్రభుత్వం నుంచి ఒత్తిడి రావడం విశేషం. అయితే వీటి వెనుక బలమైన శక్తి ఉందని.. అందువల్లే కడియం శ్రీహరి అనుచరుల వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. అయితే ఈ సంఘటన తర్వాత కడియం శ్రీహరి ఎలా స్పందిస్తారు? ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. ఒకవేళ అది ప్రభుత్వ భూమి అయితే.. ఆ స్థాయిలో కబ్జా చేస్తుంటే అధికారులు ఇన్ని రోజులపాటు ఏం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మీడియాలో వెలుగులోకి వచ్చిన తర్వాత ఇప్పుడు ఆగమేఘాల మీద చర్యలు తీసుకోవడం ఏంటని స్థానికులు మండిపడుతున్నారు.

## డబ్బులతో ఛైర్మన్ పరార్...

అదిలాబాద్, జూన్ 23, అది తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల.. ఆ ప్రాంతంలో మహేందర్ రెడ్డి అనే వ్యక్తి ప్రతిభ జూనియర్ కాలేజీ ని నిర్వహిస్తున్నాడు. మొదట్లో ఈ కాలేజీలో చదివిన విద్యార్థులకు మంచిర్యాంకులు రావడంతో.. గుర్తింపు సంపాదించుకుంది. అప్పటిదాకా మంచివాడిగా.. కాలేజీ ఛైర్మన్ గా కనిపించిన మహేందర్ రెడ్డి.. ఒక్కసారిగా తన అసలు రూపాన్ని చూపించడం మొదలుపెట్టాడు. కాలేజీ పేరు చెప్పి తెలిసిన వాళ్ళ దగ్గర అప్పులు చేయడం మొదలుపెట్టాడు. ఆ తర్వాత వాటిని ఇవ్వకుండా అలానే కాలయాపన చేశాడు. వచ్చిన డబ్బులను ఇతర మార్గాల్లో పెట్టుబడిగా పెట్టాడు. అవి కాస్త వచ్చే మార్గం లేకపోవడం.. అప్పులు తెచ్చిన దగ్గర ఒత్తిడి పెరిగిపోవడంతో మహేందర్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నాడు. రాత్రికి రాత్రే జెండా ఎత్తేశాడు.అప్పులు ఇచ్చిన వారికి డబ్బులు చెల్లించకుండా.. తన కాలేజీని మధ్యవర్తుల సహాయంతో అమ్మాలని మహేందర్ రెడ్డి నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. విద్యార్థులకు కూడా సర్టిఫికెట్లను మధ్యవర్తుల ద్వారానే అందించాలని భావించినట్టు సమాచారం. అందువల్లే అతడు కొంతమంది మధ్యవర్తులను నియమించుకొని ఈ తతంగాన్ని చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. అయితే ఈ విషయాన్ని తెలుసుకున్న అప్పులు ఇచ్చినవారు ఆందోళనకు దిగారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా మహేందర్ రెడ్డి నిర్వాకం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైగా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడానికి డబ్బులు అడుగుతున్నట్టు సమాచారం. అయితే ఈ విషయం కాస్త పోలీసుల దాకా వెళ్ళింది. పోలీసులు మధ్యవర్తులను అదుపులోకి తీసుకున్నారు. మహేందర్ రెడ్డి ఆచూకీ ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి.. వారిని సన్మార్గంలో పెట్టాల్సిన ఛైర్మన్ ఇలా దారి తప్పడం పట్ల విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యను వ్యాపారంగా మార్చేసి.. అడ్డగోలుగా అప్పులు తెచ్చి.. చివరికి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న మహేందర్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.. మహేందర్ రెడ్డి తొలి రోజుల్లో కాలేజీ నిర్వహణ సక్రమంగానే చేపట్టారని.. ఆ తర్వాతే డబ్బు మీద మోజుతో అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడ్డారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అప్పులు తెచ్చి.. వాటిని ఇతర మార్గాల్లో పెట్టుబడులుగా పెట్టారని.. తిరిగి చ్చే అవకాశం లేకపోవడంతో కాలేజీని మొత్తం ఎత్తివేసారని.. రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసారని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు మహేందర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని.. విద్యార్థులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు. కాలేజీ భవనం విక్రయించి అప్పులు ఇచ్చిన వారికి తిరిగి డబ్బులు చెల్లించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు

## ఏకశిలా నగర్ లో హైడ్రా కూల్చివేతలు

పోచారం,మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధి, కొర్రెముల్ల రెవెన్యూ పరిధి ఏకశిలా నగర్ లో హైడ్రా కూల్చివేతలు జరిగాయి.ఏకశిలా నగర్ లో గల ప్రైవేట్ సర్వే నంబర్లు 739 నుండి 749 లతో ఏర్పడ్డ, వెంచర్ లో ప్లాట్ లకు అడ్డంగా, అన్ అథరైసుడ్ ప్రహరీ గోడ నిర్మించారని గుర్తించిన హైడ్రా అధికారులు, ఉదయం నుండి పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. సుమారు 7.16 ఎకరాల కాంపౌండ్ వాల్ అక్రమమని హైడ్రా అధికారులు గుర్తించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ గత ఐదు రోజుల క్రితం ఏకశిలా నగర్ ప్రాంతానికి వచ్చి పరిశీలించారు.

## యానిమల్ కారిడార్ అమలు..

ఖమ్మం, జూన్ 23,తెలంగాణలోని మణుగూరు-కొత్తగూడెం రైల్వే మార్గాన్ని వన్యప్రాణి కారిడార్గా గుర్తించేందుకు అటవీ శాఖ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇటీవల రైలు ప్రమాదంలో అడవిదున్న మృతి చెందిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. 48 కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ మార్గంలో 52 రకాల జంతువులు సంచరిస్తున్నట్లు గుర్తించారు. కారిడార్ ఏర్పాటుతో వన్యప్రాణులకు రక్షణ కల్పించనున్నారు. రైల్వే ట్రాక్కు ఇరువైపులా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, జంతువుల సంచారాన్ని పర్యవేక్షించనున్నారుతెలంగాణలోని మణుగూరు-కొత్తగూడెం (భద్రాచలం రోడ్) మధ్య ఉన్న రైల్వే మార్గాన్ని వన్యప్రాణి కారిడార్గా గుర్తించే ప్రయత్నాలు చివరి దశకు చేరుకున్నాయి. ఈ కీలక నిర్ణయం అడవుల గుండా వెళ్లే రైలు మార్గాల వల్ల వన్యప్రాణులకు తలెత్తుతున్న ప్రమాదాలను నివారించడంలో.. జీవవైవిధ్యాన్ని పరిరక్షించడంలో గణనీయమైన ముందడుగు. ఇటీవల మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఒక అడవిదున్న రైలు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందడంతో.. అటవీ శాఖ అధికారులు ఈ విషయంలో మరింత అప్రమత్తమయ్యారు. ఇలాంటి విషాద సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని వారు పట్టుదలగా ఉన్నారు.మణుగూరు, కొత్తగూడెం, భద్రాచలం, పాల్వంచ, కిన్నెరసాని డివిజన్ల పరిధిలో లక్షల హెక్టార్లలో విస్తరించి ఉన్న దట్టమైన అటవీ ప్రాంతం గుండా 48 కిలోమీటర్ల పొడవైన ఈ రైల్వే లైన్ వెళ్తుంది. ఈ మార్గంలో ప్రయాణికుల రైళ్లతో పాటు, సింగరేణి నుంచి బొగ్గు రవాణా చేసే గూడ్సు రైళ్లు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. రైల్వే లైన్లు అటవీ ఆవాసాలను ఛిన్నాభిన్నం చేసి, వన్యప్రాణుల స్వేచ్ఛా సంచారాన్ని అడ్డుకోవడమే కాకుండా, వాటికి ప్రత్యక్ష మరణాలకు కారణమవుతాయి. అందువల్ల, వెళ్లే రైల్వే మార్గాలకు వన్యప్రాణి కారిడార్లు అత్యవసరం. ఇవి జంతువులు సురక్షితంగా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళ్లేందుకు వీలు కల్పిస్తాయి.. తద్వారా వాటి ఆవాసాల విభజనను నిరోధించి, జన్యు వైవిధ్యాన్ని కాపాడతాయి.వన్యప్రాణుల సంచారంపై అవగాహన పెంచుకోవడానికి అటవీ శాఖ అధికారులు రైలు మార్గంలో ఒక సమగ్ర సర్వేను నిర్వహించారు. ఈ నివేదికను వైల్డ్లైఫ్ కన్సర్వేషన్ డిపార్ట్మెంట్కు సమర్పించారు. అక్కడి నుంచి ఇది రైల్వే శాఖ ఉన్నతాధికారులకు వెళ్లనుంది. సర్వే వివరాలు ఆసక్తికరంగా ఉన్నాయి. నెల రోజుల పరిశీలనలోనే సుమారు 52 రకాల జంతువులు, వివిధ పక్షులు ఈ ప్రాంతంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా, 110 సీసీ కెమెరాలను ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసి, దాదాపు 200 సార్లు జంతువులు, పక్షులు సంచరించిన దృశ్యాలను నమోదు చేశారు. ఈ దృశ్యాలను వన్యప్రాణుల డిపార్ట్మెంట్కు అందజేశారు.ఈ అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణ, వాటి నీటి అవసరాల కోసం ఇటీవల అనేక చర్యలు చేపట్టారు. అడవి జంతువుల అభివృద్ధి కోసం గడ్డి మైదానాలను ఏర్పాటు చేశారు. సుమారు వెయ్యి వరకు చెక్డ్యాంలు, సోలార్ బోర్లు, నీటి తొట్లను అమర్చారు. దీనివల్ల మూగజీవుల సంచారం మరింత పెరిగింది. అయితే అదే సమయంలో రైలు ప్రమాదాల ముప్పు కూడా ఎక్కువైంది.రైల్వే శాఖ ఏదైనా మార్గాన్ని యానిమల్ కారిడార్గా ప్రకటిస్తే.. ఆ మార్గంలో వన్యప్రాణులు రైల్వే ట్రాక్లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటారు. ఇందులో భాగంగా.. రైల్వే ట్రాక్కు ఇరువైపులా ఫెన్సింగ్ (కంచె) ఏర్పాటు చేస్తారు. ఇది జంతువులు పట్టాలపైకి రాకుండా అడ్డుకుంటుంది. అయినప్పటికీ సమస్య తీవ్రత తగ్గకుంటే.. లేదా కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక పరిస్థితులు ఉంటే, సెక్యూరిటీ సిబ్బందిని నియమించి వన్యప్రాణుల సంచారాన్ని పర్యవేక్షిస్తారు. లోకోపైలెట్లకు ముందుగానే సమాచారం అందిస్తారు. అవసరమైతే.. రైళ్ల వేగాన్ని తగ్గించడం, లేదా అండర్పాస్లు, ఓవర్పాస్లు వంటి నిర్మాణాలు చేపట్టడం ద్వారా జంతువులు సురక్షితంగా దాటేందుకు వీలు కల్పిస్తారు.ఇటీవల అడవి దున్న రైల్వే ప్రమాదంలో మృతి చెందడంతో సర్వే నిర్వహించామని ఎఫ్డీఓ(ఈఆూ) మక్సూద్ తెలిపారు.

## అక్కడ వానలే..వానలు

నిజామాబాద్, జూన్ 23, మిన్ను కురిస్తేనే మన్ను పండుతుంది. మొన్న పండితేనే నోట్లోకి ఐదు వేళ్ళూ వెళతాయి. లేకుంటే అంతే సంగతులు.. మనదేశమే కాదు.. ప్రపంచం మొత్తం మీదే పరిస్థితి. వర్షం కురిస్తేనే పంటలు పండుతాయి. పంటలు పండితేనే భూమ్మీద మనిషి మనుగడ కొనసాగుతుంది. వర్షాలు కురువని నాడు.. ఆ



పంటలు పండని నాడు.. మనిషి మనుగడ ముగిసిపోతుంది.ఈ ఏడాది వర్షాలు బాగా కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. మే చివరి వారం లోనే నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయని.. బంగాళాఖాతంలో అల్పపీడనాలు, వాయుగుండాలు ఏర్పడతాయని.. తద్వారా వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ నిపుణులు వెల్లడించారు. మే చివరి వారంలో నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. అడపాదడప వర్షాలు కూడా కురిసాయి. దీంతో రైతులు దుక్కులు దున్నారు. విత్తనాలు కూడా విత్తారు. సాగు పనులు చేపట్టేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలోనే మందు మురిపించిన వర్షాలు ఆ తర్వాత ముఖం చాటేసాయి. ఫలితంగా నిండు వాన కాలంలో రెండో ఎండాకాలం మాదిరిగా సూర్యుడి రెచ్చిపోతున్నాడు. బీభత్సంగా ఎండకాస్తూ జనాలకు చుక్కలు చూపిస్తున్నాడు. దీంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఎండకు తీవ్ర ఉక్కపోత కూడా కారణం కావడంతో పగటిపూట కాదు రాత్రిపూట కూడా ప్రజలు నరకం చూస్తున్నారు. కంటినిండా కునుకు కూడా కరువు కావడంతో ఇబ్బంది పడుతున్నారు.ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి దారుణంగా ఉంది. వర్షాలు లేకపోవడంతో విత్తిన విత్తనాలు మొలకెత్తలేదు. మొలకెత్తిన మొలకలు మాడిపోతున్నాయి. వాటిని కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఉన్న వనరులతో నీటి తడులు ఇస్తున్నారు. ఇక కొన్ని ప్రాంతాల్లో అయితే రైతులు వాన దేవుడికి పూజలు చేస్తున్నారు. కప్పతల్లి ఆట ఆడుతూ వరుణుడు కరుణించాలని కోరుతున్నారు. వరద పాశం నాకుతూ వర్షాలు కురవాలని దేవుడికి మొక్కుతున్నారు.. తెలంగాణలోని ఓ ప్రాంతంలో రైతులు కప్పతల్లి ఆట ఆడారు. రోకలిని ఇద్దరు వ్యక్తులు మోస్తూ.. మధ్యలో ఒక వస్త్రంలో కప్పను కట్టారు. ఆ కప్ప మీద నీళ్లు చల్లుతూ ఊరంతా ప్రదర్శన చేశారు. డప్పులు కొట్టుకుంటూ వర్షాలు కురవాలని పూజలు చేశారు. అయితే వాతావరణ శాఖ అంచనా ప్రకారం జూలై మొదటి వారం దాకా వర్షాలు కురిసే అవకాశం లేదని తెలుస్తోంది. ఋతుపవనాల విస్తరణలో మందగమనం వల్లే ఇలాంటి పరిస్థితి చోటుచేసుకుందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం లేదా వాయుగుండం లేదా ఉపరితల ద్రోణి ఏర్పడితేనే పరిస్థితి మెరుగవుతుందని వారు అంటున్నారు. అయితే కప్పతల్లి ఆట ఆడటం వల్ల వర్షాలు కురుస్తాయని గ్రామస్తులు నమ్ముతారు. వరద పాశం నాకినా కూడా వర్షాలు కురుస్తాయని భావిస్తుంటారు. వర్షాకాలంలో వర్షాలు కురియకపోతే రైతులు ఇలాంటి పనులు చేస్తుంటారు.. అయితే ఇవి చేస్తే వర్షాలు పడతాయని రైతులు భావిస్తుంటే.. వీటికి వర్షాలకు ఏంటి సంబంధం అని కొంతమంది ప్రశ్నిస్తుంటారు. అయినప్పటికీ వారి నమ్మకం ఆధారంగానే రైతులు ముందుకు సాగుతుంటారు.

## భూ సమస్యలపై 8 లక్షలకుపైగా దరఖాస్తులు

హైదరాబాద్, జూన్ 23, రాష్ట్రంలో తలపెట్టిన రెవెన్యూ సదస్సులు ముగిశాయి. భూ సమస్యలపై 8 లక్షలకుపైగా దరఖాస్తులు అందాయి. 3 దశల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో భారీగా అప్లికేషన్లు వచ్చాయి. సమస్యల పరిష్కారానికి ఆగస్టు 15వ తేదీని డెడ్ లైన్ గా నిర్ణయించారు.రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు భారీగా వెల్లువెత్తాయి. కొత్త రెవెన్యూ చట్టం భూభారతి అమల్లోకి వచ్చాక తెలంగాణ సర్కార్? చేపట్టిన మూడు విడతల సదస్సుల్లో 8 లక్షలకుపైగా దరఖాస్తులు అందాయి. ఏప్రిల్ 17 నుంచి 30 వరకు నాలుగు మండలాల్లో ముందుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆ తర్వాత రెండో దశ కింద మరో 28 మండలాల్లో దరఖాస్తులను స్వీకరించారు. మూడో విడతగా మిగిలిన మండలాల్లో నిర్వహించారు.రాష్ట్రంలో రెవెన్యూ సదస్సులు - ముఖ్య వివరాలు..ఏప్రిల్ 14వ తేదీన భూ భారతి చట్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆరోజు నుంచే రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టారు.ఈ చట్టాన్ని దశల వారీగా అమలులోకి తీసుకువచ్చారు. మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు 4మండలాల్లో నిర్వహించిన 72 రెవెన్యూ సదస్సుల్లో 12వేల దరఖాస్తులు అందాయి.ఆ తర్వాత రెండవ దశలో మే 5వ తేదీ నుంచి 28 మండలాల్లో నిర్వహించిన 414 సదస్సుల్లో 46 వేల దరఖాస్తులు అందాయి. సాదాబైనామాల అంశం మినహా సుమారు 60 శాతంపైగా సమస్యలకు పరిష్కారం చూపారు.జూన్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 561 మండలాల్లో 10,239 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి 8 లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చాయి.

## రైతు భరోసా రాజకీయం

హైదరాబాద్, జూన్ 23, తెలంగాణలో రైతు భరోసా (పూర్వం రైతు బంధు) పథకం చుట్టూ రాజకీయ వివాదం రగులుతోంది. ఇటీవలే రైతు భరోసా డబ్బులను రేవంత్ సర్కార్ విడుదల చేసింది. అయితే నాలుగు ఎకరాలలోపు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. కానీ మిగతా రైతులకు ఇస్తారా లేదా అన్నది స్పష్టత లేదు. గతంలో కూడా ఐదెకరాలకే రైతు భరోసా ఇచ్చింది. దీంతో ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.రైతు భరోసా కొందరికే ఇవ్వడంపై బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. సీఎం రేవంత్రెడ్డి.. అందరికీ ఇస్తామని ప్రకటించి.. ఇప్పుడు కొందరికే చెల్లించడం ఏంటని ప్రశ్నిస్తోంది. తాజాగా మాజీ మంత్రి హరీశ్రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని, రైతు భరోసా నిధుల విడుదలలో జాప్యం జరిగితే రెండు లక్షల మంది రైతులతో ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)పై ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక చర్చనీయాంశంగా మారాయిరైతు భరోసా పథకం తెలంగాణ రైతులకు పంట పెట్టుబడి సాయంగా కీలక పాత్ర పోషిస్తుంది. ఈ పథకం కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున సంవత్సరానికి రూ.12 వేలు అందజేస్తామని రేవంత్ సర్కార్ ప్రకటించింది. అయితే, ఓఆర్ఆర్ లోపల ఉన్న రైతులకు ఈ సాయం అందకపోవడంపై హరీశ్రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిధులు అందకపోతే రైతుల జీవనోపాధి ప్రశ్నార్థకమవుతుందని, ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన ఆరోపించారు.హరీశ్రావు చేసిన "రెండు లక్షల రైతులతో ఓఆర్ఆర్పై కూర్చుంటాం" అనే వ్యాఖ్య రాజకీయంగా గమనార్హం. ఇది ఒకవైపు రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడానికి, మరోవైపు రాష్ట్రంలో బీఆర్ఎస్ రాజకీయ ఉనికిని చాటుకోవడానికి ఉద్దేశించిన వ్యూహంగా కనిపిస్తుంది. ఓఆర్ఆర్ హైదరాబాద్ ఆర్థిక కేంద్రంగా ఉండటంతో, అక్కడ ఆందోళన రాష్ట్రవ్యాప్త దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ హెచ్చరిక రైతుల మద్దతును సమీకరించే ప్రయత్నంగా భావించవచ్చు.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొంది. రైతు భరోసా నిధులను 41.25 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించింది. అయితే, ఓఆర్ఆర్ లోపల ఉన్న రైతులకు నిధులు అందకపోవడంపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానం రాలేదు. ఈ నేపథ్యంలో, హరీశ్రావు విమర్శలు ప్రభుత్వాన్ని రక్షణాత్మక స్థితిలో నిలిపాయి.ఓఆర్ఆర్ లోపల ఉన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు కేవలం రైతు భరోసా నిధులకు పరిమితం కాదు. ఈ ప్రాంతంలో భూములు రియల్ ఎస్టేట్, పారిశ్రామిక అభివృద్ధికి ఉపయోగపడుతుండటంతో, రైతుల భూములు కోల్పోయే ప్రమాదం ఉంది. రైతు భరోసా నిధులు అందకపోవడం వారి ఆర్థిక స్థిరత్వాన్ని మరింత దెబ్బతీస్తుంది. ఈ సమస్యలను పరిష్కరించకపోతే, హరీశ్రావు హెచ్చరించినట్లు భారీ ఆందోళనలు తప్పవు.ఈ వివాదం రైతుల సమస్యలను రాజకీయ కేంద్ర బిందువుగా మార్చింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రాజకీయ యుద్ధం రైతుల మద్దతు కోసం జరుగుతున్న పోటీని సూచిస్తుంది. హరీశ్రావు ఆందోళన హెచ్చరిక రైతులలో ఆగ్రహాన్ని రగిలించే అవకాశం ఉంది. అదే సమయంలో ప్రభుత్వం తన విధానాలను సమర్థించుకోవలసిన ఒత్తిడి ఎదుర్కొంటుంది. ఈ పరిస్థితి రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపును తీసుకురావచ్చు.

# లోకేశ్ నెంబర్ 2

విజయవాడ, జూన్ 23,కూటమి ప్రభుత్వంలో నారా లోకేశ్ నిదానంగా కీలకంగా మారుతున్నారు. లోకేశ్ ను కేవలం మంత్రిపదవిలో చూడటానికి వీలులేదు. క్రమేపీ లోకేశ్ తండ్రి ముఖ్యమంత్రి చంద్రబాబుని దాటేసేందుకు ప్రయత్నాలు ఎప్పుడో ప్రారంభించినా ఇప్పుడిప్పుడే సఫలమవుతున్నట్లు కనిపిస్తున్నాయి. లోకేశ్ 2014 ఎన్నికలకు ముందు వరకూ బ్యాక్ ఎండ్ లో పార్టీలో పనిచేసినా ఎవరికీ పెద్దగా ఆయనపై ఒక అభిప్రాయం లేదు. కానీ 2014 ఎన్నికల్లో మంత్రి అయిన నాటి నుంచి పార్టీపై పట్టు సంపాదించుకున్నారు. నేతలను పక్కన పెట్టారు. కేవలం కార్యకర్తలనే దగ్గరకు తీసుకునే నేతగా నారా లోకేశ్ పేరు సంపాదించుకున్నారు. నారా లోకేశ్ కార్యకర్తల



సంక్షేమాన్నిపట్టించుకోవడంలో చంద్రబాబు కంటే ముందున్నారన్న మాట ప్రతినోటా పార్టీలో వినపడుతుంది.. అర్హత ఉన్నోళ్లు టెన్షన్ పడక్కర్లేదు. కార్యకర్తల సంక్షేమం కోసం నారా లోకేశ్ తీసుకు వచ్చిన బీమా పథకాలు కానీ,కార్యకర్తలకు అన్యాయం జరిగితే వెంటనే స్పందించే తీరు కానీ, కార్యకర్తల వెన్నంటే ఉంటాననే బలమైన సంకేతాలు పంపడం వల్ల కానీ ఇప్పుడు పసుపు పార్టీ కార్యకర్తల నరనరాల్లో నారా లోకేశ్ నామస్మరణ మాత్రమే వినపడుతుంది. చెప్పాలంటే క్యాడర్ విషయానికి వచ్చేసరికి చంద్రబాబు లోకేశ్ కంటే కొంత వెనకబడి ఉన్నారనే అనుకోవాలి. లోకేశ్ మాట పార్టీలో చెల్లుబాటు అవుతుందన్న అభిప్రాయం మరింత బలపడటంతో ఇప్పుడు లీడర్లు కూడా లోకేశ్ చుట్టూ ప్రదిక్షిణలు చేస్తున్నారు. ఇది పార్టీ పరంగా మాత్రమే. ఇక చంద్రబాబు కున్న రాజకీయ అనుభవం రాకపోయినా ఆయన వెంట నడుస్తూ వ్యూహాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.ప్రభుత్వంలో నెంబర్ 2 ఎవరంటే ఎవరైనా ఠక్కున నారా లోకేశ్ పేరు మాత్రమే చెబుతారు. పవన్ కల్యాణ్ నెంబర్ 3 అనాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నారాలోకేశ్ పవన్ కల్యాణ్ కు సంబంధించిన శాఖల్లో వేలు పెట్టరు.కానీ, మిగిలిన అన్ని శాఖల విషయంలో మాత్రం లోకేశ్ ముద్ర ఉండేలా చూసుకుంటున్నారు. పాలనలో తన పట్టు నిరూపించుకోవడం కోసం లోకేశ్ టీం మన మిత్ర యాప్ ను తేవడమే కాకుండా ప్రజలకు ప్రభుత్వాన్నిచేరువ చేసేందుకు ప్రయత్నిస్తుంది. దాదాపు 150 రకాల సేవలు మన మిత్ర ద్వారా కేవలం వాట్సప్ ద్వారా పరిష్కరించడంలో లోకేశ్ టీం సక్సెస్ అయింది. ఇక తల్లికి వందనం నిధులు విడుదల చేయించి తన శాఖలోనూ తనకు తిరుగులేదని లోకేశ్ నిరూపించుకున్నారు. ఢిల్లీ లో పర్యటిస్తూ... చంద్రబాబు కూడా నారా లోకేశ్ కు మరింతగా పొలిటికల్ గ్రిప్ సంపాదించుకునేందుకు తరచూ ఢిల్లీ పర్యటనలకు పంపుతున్నారు.గతంలో చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన సమస్యలపై తరచూ ఢిల్లీ వెళ్లేవారు. కానీ ఈ మధ్య కాలంలో నారా లోకేశ్ తరచూ ఢిల్లీ వెళుతుండటం కూడా తన తర్వాత లోకేశ్ అని ఢిల్లీ పెద్దలకు కూడా చెప్పే ప్రయత్నం చేస్తున్నట్లే కనిపిస్తుంది. ఢిల్లీకి వెళ్లిన నారా లోకేశ్ రెండు రోజుల పర్యటించి వివిధ కేంద్ర మంత్రులను కలసి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులపై చర్చించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కూడా కలిసి వచ్చారు. దీనికితోడు కాగ్నిజెంట్ ప్రతినిధులతో సమావేశమై విశాఖలో ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు ఒప్పించగలిగారు. ప్రధాని నరేంద్ర మోదీ సయితం ప్రస్తుతం చంద్రబాబు, పవన్ పేర్లతో పాటు లోకేశ్ పేరు కూడా చెప్పడం, విమానాశ్రయంలో లోకేశ్ ను దగ్గరకు తీసుకోవడం చూస్తుంటే లోకేశ్ కు అధికార ముద్ర కూడా పడిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి

# ప్రాణాలు తీస్తున్న అభిమానం



గుంటూరు, జూన్ 23,జగన్ సత్తెనపల్లి పర్యటనలో అపశృతి జరిగిన సంగతి తెలిసిందే. జగన్ కాన్వాయ్ లోని ఓ వాహనం ఢీకొట్టడంతో చెంగయ్య అనే వృద్ధుడు మృతి చెందాడని అంతా భావించారు. అయితే అటువంటిదేమీ లేదని..గుర్తుతెలియని వాహనం ఢీకొని చెంగయ్య మృతి చెందాడని గుంటూరు ఎస్పీ ప్రకటించారు. రాజకీయ నేతల పట్ల కొందరు విపరీతంగా అభిమానం పెంచుకుంటారు. వారికోసం పరితపిస్తుంటారు. వారిని చూడగానే పూనకాలు వచ్చినట్లు ప్రవర్తిస్తుంటారు. వారి ప్రాపకం కోసం పిచ్చిగా వ్యవహరిస్తుంటారు. ఈ క్రమంలో ప్రాణాల మీదకు తెచ్చుకుంటారు. అలానే ప్రాణాల మీదకు తెచ్చుకున్నాడు చెంగయ్య అనే వైసీపీ కార్యకర్త. మొన్నటికి మొన్న జగన్ సత్తెనపల్లి పర్యటనలో అపశృతి జరిగిన సంగతి తెలిసిందే. జగన్ కాన్వాయ్ లోని ఓ వాహనం ఢీకొట్టడంతో చెంగయ్య అనే వృద్ధుడు మృతి చెందాడని అంతా భావించారు. అయితే అటువంటిదేమీ లేదనిఎగుర్తుతెలియని వాహనం ఢీకొని చెంగయ్య మృతి చెందాడని గుంటూరు ఎస్పీ ప్రకటించారు. దీంతో వివాదం సద్దుమణిగింది. అయితే తాజాగా ఓ వీడియో బయటకు వచ్చింది. నేరుగా జగన్మోహన్ రెడ్డి ప్రయాణిస్తున్న వాహనం చక్రాల కింద ఓ మనిషి నలిగిపోయినట్లు కనిపించింది. దీంతో అది చెంగయ్య అని తెగ ప్రచారం నడుస్తోంది.ఏడాది కిందట చనిపోయిన ఓ కార్యకర్త విగ్రహ ఆవిష్కరణకు సత్తెనపల్లి వెళ్లారు జగన్మోహన్ రెడ్డి.అయితే జగన్ పర్యటనల్లో శాంతిభద్రతలు విఘాతం కలుగుతున్నాయని భావించి పోలీసులు కొన్ని రకాల ఆంక్షలు విధించారు. పరిమిత వాహనాలతో పాటు 100 మందితో విగ్రహ ఆవిష్కరణ చేసుకోవాలని సూచించారు.అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా జన సమీకరణ చేశాయి. దాదాపు 6 గంటల పాటు ఆలస్యంగా ప్రారంభమైన జగన్ పర్యటన రెండు కిలోమీటర్ల మేర సాగడానికి.. దాదాపు 6 గంటలకు పైగా పట్టింది.అయితే అదే రోజు గుంటూరు జిల్లా పరిధిలో చంగయ్య అనే వృద్ధుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. జగన్ కాన్వాయ్ లోని వాహనం ఢీ కొట్టి ఆయన మృతి చెందాడని రోజంతా ప్రచారం నడిచింది. అయితే ఆరోజుఎసాయంత్రానికి గుంటూరు ఎస్పీ దీనిపై క్లారిటీ ఇచ్చారు. చెంగయ్య గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి చనిపోయారని ఎఫ్ఐఆర్ లో నమోదు చేశారు. దీంతో ఈ వివాదం అంతటితో సద్దుమణిగింది అని అంతా భావించారు.కానీ సమీప ప్రాంతాల్లో సీసీటీవీ ఫుటేజీ పరిశీలించిన పోలీసులకు ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి.ప్రధాన రహదారి క్రాసింగ్ వద్ద జగన్ కాన్వాయ్ వెళ్తోంది. భారీగా జనాలు గుమిగూడారు. ఈ క్రమంలో ఓవృద్ధుడు జగన్ ప్రయాణిస్తున్న వాహనం చక్రాల కింద పడిపోయాడు. పక్కనే ఉన్న వైసీపీ కార్యకర్తలు కేకలు వేసిన ఎవరూ పట్టించుకోలేదు. దీంతో తీవ్ర గాయాల పాలైన వృద్ధ దును పక్కకు లాగి సఫర్యలు చేశారు.ఇంతలో పోలీసులు వచ్చి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందాడు. అయితే ఈ కేసు విచారణలో భాగంగా పోలీసులు సమీప ప్రాంతాల్లో సిసి ఫుటేజీలను పరిశీలించారు. అయితే జగన్ ప్రయాణించే వాహనం కిందపడి నలిగిపోయిన వ్యక్తి చెంగయ్య అని తేలింది. మరోవైపు ఆ సమయంలో అక్కడ ఉన్న వైసీపీ కార్యకర్తలను పోలీసులు విచారించారు. అసలు ఆ రోజు ఏం జరిగింది అనే దానిపై ఆరా తీశారు. అయితే వృద్ధుడు చంగయ్య జగన్ ప్రయాణించే వాహనం కిందపడి తీవ్ర గాయాల పాలయ్యాడని.. కేకలు వేసినా వాహనం ఆపలేదని సదరు వైసీపీ కార్యకర్తలు పోలీసు విచారణలోతెలిపినట్లు సమాచారం. మొత్తానికైతే జగన్ వాహనం కిందపడి చెంగయ్య మృతి చెందడం రాజకీయ దుమారానికి దారి తీసే అవకాశం ఉంది. దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుంది.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలా సమర్థించుకుంటుందో చూడాలి. అయితే అభిమానం అనే మాట మూల్యం చెల్లించుకోవడం అంటే చెంగయ్యను గుర్తు చేసుకోవాల్సి ఉంటుంది.

## అగ్నికి ఆహుతి అయిన ట్యాంకర్

తిరుపతి,తిరుపతి జిల్లా గూడూరు రూరల్ ప్రాంతం లో గూడూరు వెంకటగిరి రోడ్డు రహదారి పై తుంగపాలెం చెమిర్తి రోడ్డు వద్ద ఓ ట్యాంకర్ అగ్నికి ఆహుతైనది. .

ఈ ప్రమాదం లో ట్యాంకర్ ఇంజిన్ బాగం పూర్తిగా కాలిపోయింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జగన్ ధైర్యం వెనుక అదేనా....



గుంటూరు, జూన్ 23, వైసీపీ అధినేత వైఎస్ జగన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆలోచనలో పడిందా? ఆయనపై చర్యలు తీసుకోకపోవడానికి కారణాలు ఏమై ఉంటాయన్నది ఇప్పుడు కూటమి పార్టీలో పెద్దయెత్తున చర్చజరుగుతుంది.కొన్నేళ్లుగా జగన్ పై ఉన్న కేసులన్నీ పెండింగ్ లోనే ఉన్నాయని, కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదని కూటమి పార్టీలో ఎక్కువ మంది నేతలు అభిప్రాయపడుతున్నారు. మోదీ తనకు అనుకూలంగా ఉంటారన్న ధైర్యంతోనే జగన్ ఉన్నారని టీడీపీ నేతలు కూడా భావిస్తున్నారు. అందుకు ఆంధ్రప్రదేశ్ లో లిక్కర్ స్కామ్ పై ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు నిందితులను విచారించి చాలా రోజులయినప్పటికీ ఇప్పటికీ ముందడగు పోవడంపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. జగన్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లోనూ పురోగతి లేదు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న సీబీఐ అధికారులు కూడా దీనిపై పెద్దగా స్పందించడం లేదు. ఇక 2019లో జరిగిన వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులోనూ పురోగతి లేదు. అసలు నిందితులని అనుమానిస్తున్న వారిని పట్టించుకోవడం లేదు. ఈ ఇప్పటికే ఈ కేసు సీబీఐ విచారణ ప్రారంభించి ఇన్నేళ్లవుతున్నా అంగుళం కదలకపోవడానికి కారణాలపై ముఖ్యంగా టీడీపీ నేతల్లోనే చర్చ మొదలయింది. జగన్ బెంగళూరులో ఉంటున్నప్పటికీ, ఢిల్లీ గడప తొక్కపోయినప్పటికీ అక్కడి వారితో సంబంధాలు బాగానే నెరుపుతున్నారన్న అనుమానాన్ని టీడీపీ సీనియర్ నేత ఒకరు వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బీజేపీ కూడా వైసీపీ ఎంపీల జోలికి పోవడం లేదు. ఇద్దరిని మాత్రమే రాజీనామా చేయించగలిగింది. కనీసం జగన్ పై వత్తిడి చేసే ప్రయత్నం చేయలేదు. నాడు టీడీపీలో ఉన్న రాజ్యసభ సభ్యులందరూ నలుగురు వెళ్లి బీజేపీలో కలిశారని, నేడు ఏడాది అవుతున్నా కేవలం ఇద్దరు మాత్రమే రాజీనామా చేశారని, వారిలో ఒకరు తిరిగి బీజేపీలో చేరగా, మరొకరి స్థానంలో బీజేపీ అభ్యర్థినే పోటీకి నిలబెట్టి గెలిపించుకున్నారంటున్నారు. జగన్ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుల్లో ఆర్థికంగా బలవంతులున్నప్పటికీ వారి జోలికి వెళ్లకపోవడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాజ్యసభలో జగన్ ను జీరో చేయాలంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీయే సహకరించడం లేదన్న భావన తెలుగు తమ్ముళ్లలో వ్యక్తమవుతుంది. . అందుకే జగన్ ధైర్యంగా రాష్ట్రంలో తిరిగగలుగుతున్నారని, ఢిల్లీలో ఉన్న పెద్దలకు జగన్ పట్ల ఉన్న సాఫ్ట్ కార్నర్ ఇలాంటి పరిస్థితిని తెచ్చిపెట్టిందన్న అభిప్రాయం పసుపు పార్టీలో పుష్కలంగా కనిపిస్తుంది. తమ చేతికి మట్టి అంటకుండా కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థల చేత అరెస్ట్ లు చేయించాలని భావించిన తెలుగుదేశం పార్టీ నేతల ఆశలు నిజం కాకపోవడంతో రాను రాను ఇక జగన్ కు క్రేజ్ పెరిగే అవకాశముండటంతో అప్పుడు బీజేపీ ప్రభుత్వం కూడా సహకరించే అవకాశం ఉండకపోవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐ విచారణలు వంటివి తాబేటి నడకలా సాగుతుండటంతో ఈ అనుమనాలు సహజంగానే కలుగుతున్నాయి. మరి నిజమేంటో కానీ.. జగన్ ఏ ధైర్యంతో ఉన్నారన్నది ఆయనకే తెలియాలి.

# ఇంధనశాఖలో దళారీల రాజ్యం

విజయవాడ, జూన్ 23, ఏపీ ఇంధన శాఖలో తాత్కాలిక ఉద్యోగుల పెత్తనం సాగుతోంది. లక్షల కోట్ల ఖరీదైన ప్రాజెక్టుల బాధ్యతల్ని అనుభవం లేని వారికి, కన్సల్టెంట్లకు అప్పచెప్పడం వెనుక ఆంతర్యం ఏమిటనే చర్చ జరుగుతోంది. ఓఉన్నతాధికారి కనుసన్నల్లో జరుగుతున్న నియామకాలు, విధుల కేటాయింపులో మతలబు ఏమిటనే చర్చ ప్రభుత్వ వర్గాల్లో జరుగుతోంది.ఇంధన రంగంలో పురోగతి సాధించేందుకు ప్రైవేట్ భాగస్వామ్యంతో లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు వివిధ దశల్లో సాగుతున్నాయి.ఏపీ జెన్కో పరిధిలోని సాంప్రదాయేతర ఇంధన వనరుల శాఖ ద్వారా ప్రైవేట్ పెట్టుబడులతో ఈ ప్రాజెక్టుల్ని చేపడుతున్నారు. ప్రస్తుతం ఇంధన శాఖలో కీలక నిర్ణయాలన్నీ ఓ అధికారి కనుసన్నల్లోనే జరుగుతున్నాయి. వీటిపై ఐఏఎస్‌ల పర్యవేక్షణ లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. కొన్నేళ్లుగా ఏపీలో సోలార్, గ్రీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజీ వంటి పద్ధతుల్లో విద్యుతుత్పత్తి కోసం భారీ పెట్టుబడులతో ప్రాజెక్టుల్ని చేపట్టారు. భవిష్యత్‌లో ఏర్పడే విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి సాధించడంతో పాటు గ్రిడ్ అవసరాలను తీర్చేలా భారీ ఎత్తున ప్రాజెక్టుల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంటోంది. దాదాపు రూ.3లక్షల కోట్ల ఖరీదు చేసే ప్రాజెక్టుల్ని ఏపీ ఇంధన శాఖ ఆధ్వర్యంలో వివిధ దశల్లో ఉన్నాయి.ప్రస్తుతం ఏపీలో నిర్మిస్తున్న నూతన ఇంధన వనరుల ప్రాజెక్టుల్లో విండ్ పవర్, సోలార్ పవర్, స్మాల్ హైడ్రో, బయో మాస్ బేస్డ్ ప్రాజెక్టులు, బయో ఎనర్జీ కో జనరేషన్, మునిసిపల్ సాలిడ్ వేస్ట్,ఇండస్ట్రియల్ వేస్ట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. 2024-25 నాటికి ఈ ప్రాజెక్టుల ద్వారా 9982.489 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగేది. 2025-26లో ఇప్పటి వరకు మరో 36మెగావాట్ల ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం 10వేల మెగావాట్ల విద్యుత్‌ను ఈ శాఖ చేరుకుంది.మరోవైపు రాష్ట్రంలో దాదాపు రూ.3లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టుల్ని నెడ్‌కాప్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టింది. వీటి నిర్వహణ, ప్రాజెక్టుల పర్యవేక్షణ, విద్యుత్ కొనుగోళ్లు వంటి అంశాలపై ఐఏ??ఎస్ అధికారుల పర్యవేక్షణ తప్పించడం ఎందుకనే చర్చ జరుగుతోంది.ఆంధ్ర ప్రదేశ్ ఇంధన రంగంలో పురోగతిని సాధించేందుకు కొత్త తరహా ప్రాజెక్టులకు కొన్నేళ్లుగా ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రైవేట్ భాగస్వామ్యంలో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. తద్వారా రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. సాధారణంగా ప్రభుత్వ భాగస్వామ్యంలో ఏర్పాటు చేసే సంస్థలను ఐఏ?ఎస్ అధికారులనూ, అయా శాఖల్లో నిష్ణాతులైన వారికి బాధ్యతలు అప్పగిస్తుంటారు.ప్రస్తుతం ఎన్ ఆర్ ఈడీ క్యాప్ వీసీ, ఎండీగా ఉన్న కమలాకర్ బాబు గతంలో సోలార్ పవర్ కార్పొరేషన్ కు ఎండీగా ఉండేవారు. అప్పట్లోఎన్ ఆర్ ఈడీ క్యాప్ ఎండీగా ఐఏఎస్ అధికారి చక్రధర బాబు ఉండేవారు. నెడ్‌కాప్ ఎండీకి మరో అధికారికి పొసగక పోవడంతో ఆయనను కేవలం జెన్కోకు మాత్రమే పరిమితం చేశారనే ప్రచారం ఇంధన శాఖలో ఉంది.ఆ తర్వాత అనూహ్యంగా నెడ్‌కాప్ వీసీఎండీ బాధ్యతలు కమలాకర్ బాబుకు అప్పగించారు. ఆయనకు ఇంధన శాఖతో ఎలాంటి సంబంధం, అనుభవం లేకున్నా కీలక బాధ్యతలు అప్పగించేశారు. ఐఏఎస్ అధికారులు నిర్వహించాల్సిన కీలక బాధ్యతల్ని వైద్య శాఖలో రిటైర్ అయిన ఒక గ్రూపు 4 అధికారికి అప్పగించడం వెనుక ఏమి జరిగిందనేది అంతుచిక్కని వ్యవహారంగా మారిందిఏపీలో కీలకమైన నూతన ఇంధన వనరుల శాఖకు విద్యుత్ రంగంలో అనుభవం, అర్హతలు ఉన్న అధికారుల్ని నియమించక పోవడం వెనుక గుట్టు ఏమిటనే చర్చ ఆ శాఖలో జరుగుతోంది. వైద్య శాఖకు చెందిన రిటైర్డ్ అధికారిని ఎన్ ఆర్ ఈడీ క్యాప్ వీసీగా నియమిస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న విజయానంద్, ప్రస్తుతం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కూడా కొనసాగుతున్నారు. ఇంధన శాఖలో సుదీర్ఘ కాలం పనిచేసిన అనుభవం ఉండటంతో ఇంధన శాఖ బాధ్యతలు కూడా సీఎస్ చేతిలోనే ఉన్నాయి.మరోవైపు నూతన, పునరుద్ధరణీయ ఇంధన శాఖకు తగినంత మంది శాశ్వత ఉద్యోగులు లేక పోవడంతో ఇతర శాఖల ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. లక్షల కోట్ల రుపాయల ప్రాజెక్టులు సాగుతున్న ఈ శాఖలో దానికి సంబంధం లేని వ్యక్తిని వీసీ-ఎండీగా నియమించడంపై అభ్యంతరాలు వ్యక్తమైన సమయంలో పదవీ విరమణ చేసిన మరో అధికారిని జీఎంగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఇంధన రంగానికి సంబంధం లేని వ్యక్తిని నెడ్‌కాప్ వీసీ- ఎండీగా నియమించడం, జీఎం స్థాయిలో మరో అధికారిని నియమించడం వెనుక ఇంధన శాఖ పెద్దల వ్యూహం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.ఉద్యోగుల నియామక ఉత్తర్వుల్లో ఆ శాఖకు చెందిన ఫైల్స్ మొత్తం ఎవరి ద్వారా ఎక్కడికి వెళ్లాలో కూడా ఉత్తర్వుల్లో నిర్దేశించడంలోనే అసలు మతలబు ఉన్నట్టు చెబుతున్నారు.ప్రస్తుతం లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు నిర్వహిస్తున్న నూతన, పునరుద్ధరణీయ ఇంధన వనరుల శాఖ బాధ్యతల్ని ఐఏఎస్‌లకు కాకుండా బయటి వ్యక్తులకు అప్పగించడంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.ఏపీ విద్యుత్ శాఖ మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ ఉన్నా ఆయనకు సంబంధం లేకుండానే ఆ శాఖకు సంబంధించిన కీలక నిర్ణయాలన్నీ అమలు జరుగుతున్నాయనే ప్రచారం ఉంది. ప్రభుత్వంలో అన్ని శాఖలకు సంబంధించిన కీలక నిర్ణయాలపై రిమోట్ మరో చోట ఉండటంతో విద్యుత్ శాఖ మంత్రి కూడా ముఖ్యమైన నియామకాలను, నిర్ణయాలను పట్టించుకోవడం మానేసినట్టు తెలుస్తోంది. కొన్నేళ్లుగా ఇంధన శాఖను శాసిస్తోన్న వ్యక్తి కనుసన్నల్లోనే అన్ని నియామకాలు జరుగుతుండటంపై మంత్రి కూడా కినుక వహించినట్టు ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను అర్హత లేని వ్యక్తులకు కట్టబెట్టడం వెనుక ఇతర ఉద్దేశాలు ఉన్నాయనిఇంధన శాఖలో ప్రచారం జరుగుతోంది.పెట్టుబడులు, ప్రాజెక్టులు, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు వెలుగు చూడకుండా అస్మదీయులకు కీలక బాధ్యతలు అప్పగించారని ఈ పరిణామాలతో విసుగు చెందిన మంత్రి కూడా వాటికి దూరంగా ఉంటున్నట్టు అధికార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది

# పవన్ గ్రాఫ్ పెరిగిందా...తగ్గిందా

ఏలూరు, జూన్ 23, సినిమాల్లో పవన్ కల్యాణ్ కు తిరుగులేదు. చేసింది తక్కువ సినిమాలయినా చిరంజీవికి మించిన క్రేజ్ వచ్చింది. నిజానికి మెగా స్టార్ చిరంజీవి తమ్ముడిగానే టాలీవుడ్ లోకి కాలుమోపినా తర్వాత పవన్ కల్యాణ్ తనకంటూ లక్షల సంఖ్యలో అభిమానులను సంపాదించుకున్నారు. టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిఇన్ని దశాబ్దాలు గడిచినా ఇమేజ్ ఇసుమంత కూడా చెక్కు చెదరలేదు. పవన్ కల్యాణ్ మూవీ వస్తుందంటే ఫ్యాన్స్ కు పండగే. నిజానికి అభిమానులు దేవుడిగా పవన్ కల్యాణ్ ను కీర్తిస్తుంటారు. చేతులెత్తి మొక్కుతుంటారు. కాళ్ల మీద పడితే చాలు జన్మధన్యమయిపోతుందనుకునే వారు లక్షల్లోనే ఉంటారు. అందుకే రాజకీయాల్లోకి వచ్చినా పవన్ కల్యాణ్ చరిష్మా సినిమాల్లో చెక్కు చెదరలేదు కానీ రాజకీయాల్లో మాత్రం అది రివర్స్ లో ఉంది. అధికారంలోకి రాకముందు పవన్ కల్యాణ్ కు పొలిటికల్ కూడా అనేక మంది అభిమానులుండే వారు. జనం కోసం పనిచేసే నేతగా ఆయన మాటల్లోనూ, చేతల్లోనూ కనిపించడంతో ఆయనను ఒక్కసారి ముఖ్యమంత్రి చేసుకుంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కూడా భావించారు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలయినప్పటికీ రాజకీయాలను వదలిపెట్టకుండా, ఒక్కసీటు రాకపోయినా, తాను కూడా పోటీ చేసిన రెండు స్థానాల్లో ఓటమి పాలయినా రెండో రోజునే తేరుకుని బయటకు వచ్చిన పవన్ కల్యాణ్ వైఖరిని చూసి పక్కన ఉన్న వారే ఆశ్చర్యపోయారు. సాధారణంగా అలాంటి వైఖరి ఎంత సీనియర్ రాజకీయ నేతల్లోనూ కనిపించదుజఅందుకే సినిమాల్లోగానే రాజకీయాల్లోనూ పవన్ కల్యాణ్ కు ప్రాణమిచ్చే అభిమానులు తయారయ్యారు. సామాజికవర్గం పరంగా కావచ్చు. వివిధ పార్టీలకు చెందిన న్యూట్రల్ ఓటర్లు కావచ్చు. పవన్ కు పొలిటికల్ ఫ్యాన్స్ గా మారిపోయారు. అయితే 2024 ఎన్నికల తర్వాత పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు కూడా పెద్దగా ఆయన ఇమేజ్ ఇంచు కూడా చెక్కు చెదరలేదు. కానీ ఏడాది కాలం తర్వాత మాత్రం ఆయన ఇమేజ్ కు బీటలు వారుతున్నట్లే కనిపిస్తుంది. ఎందుకంటే ప్రజాసమస్యలపై పట్టించుకోకపోవడం, రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలపై స్పందించకపోవడంతో పాటు ప్రతిపక్ష నేతపై ఎప్పటిలాగానే విరుచుకుపడుతుండటం చాలా మందికి నచ్చడం లేదు. . పవన్ కల్యాణ్ వ్యవహారశైలి పొలిటికల్ గా భిన్నంగా మారడం చూసి ఆయనకు ఓటేసిన వారే ఆశ్చర్యపోతున్నారు. ప్రశ్నిస్తానని వచ్చిన పవన్ కల్యాణ్ అధికారంలోకి



వచ్చిన తర్వాత కూడకా ప్రజలా సమస్యలపై ప్రశ్నించకుండా, ఇంకా ప్రతిపక్ష నేతను, అదీ పదకొండు సీట్లకే పరిమితమైన జగన్ ను ప్రశ్నిస్తే ఏమొస్తుందన్న భావన అందరిలోనూ కలుగుతుంది. పవన్ కల్యాణ్ అధికారం రుచులు చూసిన తర్వాత తన వైఖరిని తానే మార్చుకున్నట్లుందన్న కామెంట్స్ సోషల్ మీడియా వేదికగా ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వంలో ఉంటూ ప్రశ్నించడం కష్టమేకావచ్చు. కానీ అన్ని విషయాల్లోనూ తలూపితే ప్రభుత్వం తీసుకునే కొన్ని ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు కూడా పవన్ కల్యాణ్ రానున్నఎన్నికల్లో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఏ విషయమైనా సూటిగా మాట్లాడి తనపై పడుతున్న అపవాదును తానే చెరిపేసుకోవాలని కోరుకుంటున్నారు.

# కోడిగుడ్డుతో లాభాలే, ఈ సమస్యలు ఉన్న వారు తింటే డేంజర్..!!




కోడిగుడ్డు సంపూర్ణ పౌష్టికాహారం. ఆరోగ్య పరంగా మేలు చేస్తుంది. ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. రోజుకు ఒక గుడ్డును తీసుకోవటం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు చెబుతారు. గుడ్డులో కావాల్సిన ప్రొటీన్స్... మినరల్స్ లభ్యం అవుతాయి. గుడ్డుతో పలు రకాల వంటకాలు చేసుకోవటం ద్వారా శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. అయితే , కొన్ని రకాల సమస్యలు ఉన్న వారు మాత్రం కోడిగుడ్డుకు దూరంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మరి.. కోడిగుడ్లు ఎవరు తిన కూడదు... నిపుణులు ఏం చెబుతున్నారు.. కోడిగుడ్డు అన్ని వయసుల వారికి పౌష్టికాహారం. మధుమేహం ఉన్న వారు కోడిగుడ్డు తినటం పైన భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. అయితే, షుగరు వ్యాధి గ్రస్తులు తాము చికిత్స తీసుకుంటున్న వైద్యుడి సూచనల మేరకే తీసుకోవటం మంచిది. ఇక.. చర్మ అలర్జీలు ఉన్నవారు కోడిగుడ్డును తీసుకోకపోవటం ఉత్తమమని చెబుతున్నారు. అలర్జీలు ఉన్న వారందరికీ కోడిగుడ్డు రియాక్షన్ కలిగించక పోవచ్చు. కొందరికి మాత్రం సమస్యలు ఉంటాయి. ఇటువంటి వారు కోడిగుడ్డు తిన్న తరువాత వాంతులు, విరేచనాలు అవడం, చర్మంపై దురదలు వంటి లక్షణాలతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొందరికి కోడిగుడ్లను తిన్న తరువాత కడుపు ఉబ్బరంగా మారుతుంది. సరిగ్గా జీర్ణం అవ్వదు. ఆ తరువాత మలబద్దక సమస్య ఏర్పడుతుంది. ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్న వారు కోడిగుడ్లకు దూరంగా ఉండటం మంచిది. ఇక, మూత్ర పిండాల్లో రాళ్ల సమస్య ఉన్న వారికి కోడిగుడ్డు మంచిది కాదని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. కోడిగుడ్లలో ఉండే క్యాల్షియం కారణంగా కిడ్నీ లో స్టోన్స్ కరిగే గుణాన్ని తగ్గిస్తుంది. మరింత పెంచే అవకాశమూ ఉంటుంది. స్టోన్స్ వచ్చి తగ్గిన వారు లేదా ఆ సమస్యతో ఇంకా బాధ పడుతున్న వారు గుడ్లను తినక పోవటం మంచిది. అదే విధంగా అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్నవారు కూడా కోడిగుడ్లను తినకూడదు. అధికంగా కొలెస్ట్రాల్ ఉంటే శరీరంలో ఎల్‌డీఎల్ పెరిగి.. రక్త నాళాల సమస్యలతో గుండె పైన ప్రభావం పడుతుంది. వీరు వైద్యుల సూచన మేరకే కోడిగుడ్లు తీసుకోవటం మంచిది. గుండె సమస్యలు, హైబీపీ ఉన్నవారు సైతం వైద్యుల సూచనలతోనే వినియోగించాలి. ఇక, రోగ నిరోధక శక్తి బలహీనంగా ఉన్నవారు.. టైపా యిడ్ వంటివి వచ్చిన వారు సైతం కోడి గుడ్డు తినే విషయంలో వైద్యుల సూచన తీసుకోవాలి.

# డయాబెటిస్ ఉందా? ఈ దుంప కూరల జోలికి అసలే వెళ్లొద్దు!



డయాబెటిస్.. అత్యంత ప్రమాదకరమైన దీర్ఘకాలిక వ్యాధి. డయాబెటిస్ బాధితులు ముఖ్యంగా ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. డయాబెటిస్ ఉన్నవారు ముఖ్యంగా ఆహారంలో కార్బోహైడ్రేట్ లను తీసుకోకుండా చూసుకోవాలి. ముఖ్యంగా షుగర్ బాధితులు దుంప కూరగాయలను తినకుండా ఉంటేనే మంచిదని చెప్తారు. అధిక గ్లైసెమిక్ కలిగి ఉండటం వలన దుంప కూరగాయలను నివారించమని డైటీషియన్స్ సూచిస్తున్నారు. డయాబెటిస్ బారిన పడితే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది కాబట్టి దుంప కూరలను తినకుండా ఉంటేనే మంచిది అనే సూచన. మధుమేహాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి పనికివస్తుందని చెప్పవచ్చు. దుంప కూరగాయలలో ఉన్న సాధారణ కార్బోహైడ్రేట్స్ రక్తంలో చక్కెరను వేగంగా పెంచవచ్చు. ధాన్యాలు మరియు పప్పుదినుసులలో ఉండే కార్బోహైడ్రేట్లు శక్తిని నిదానంగా విడుదల చేయటం వలన ఇది మధుమేహం వచ్చిన వారికి ఒక మంచి ఎంపికగా చెప్పవచ్చు. దుంప కూరగాయలతో ఈ ముప్పు ముఖ్యంగా దుంప కూరలైన బంగాళాదుంపలు, బీట్ రూట్, క్యారెట్, చిలగడ దుంప వంటి దుంప కూరగాయలలో అధిక పిండి పదార్థం ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ ను బాగా పెంచుతుంది. దుంప కూరగాయలలో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి డయాబెటిస్ బాధితులకు అసలే మంచిది కాదు. అంతేకాదు వీటిలో ఉంటె సహజ చెక్కరలు కూడా మన రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ ను పెంచటం కోసం బాగా పని చేస్తాయి. డయాబెటిస్ బాధితులు ఆహారం విషయంలో జాగ్రత్త పోషకాహార నిపుణులు అందుకే దుంప కూరలు డయాబెటిస్ రోగులకు మంచిది కాదని, ఆకుకూరలు మరియు బ్రోకోలీ వంటి వాటిని, డయాబెటిస్ బాధితులు ఎంచుకోవాలని సిఫార్సు చేస్తున్నారు.సమతుల్య ఆహారం మధుమేహాన్ని నిర్వహించడానికి కీలకంగా చెప్పబడుతుంది. ఇది స్థిరమైన రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో సహాయపడే తక్కువ గ్లైసెమిక్ ఆహారాలను కలిగి ఉండాలి. డయాబెటిస్ ఉంటే వీటికి దూరంగా ఉండటం బెస్ట్ కార్బోహైడ్రేట్స్ తీసుకునే పరిమాణాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం మెరుగైన మధుమేహ నిర్వహణకు సహాయపడుతుంది అనే చెప్పటం నిర్వివాదాంశం. దుంప ఆహారాలు సులభంగా జీర్ణమై రక్తంలో గ్లూకోజ్ త్వరగా విడుదల అవుతుంది. అందుకే దుంప ఆహారాలకు మధుమేహం బారిన పడిన వారు దూరంగా ఉండటమే మంచిది.

# లివర్ ను కాపాడుకోండి.. లివర్ ఆరోగ్యం కోసం ఈ పండ్లు తినండి



మన శరీరంలో లివర్ అత్యంత ముఖ్యమైన అవయవం. లివర్ మన శరీరంలోని రక్తాన్ని శుద్ధి చేయడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. మన శరీరం నుంచి విషపదార్థాలను తొలగించి శరీరాన్ని డిటాక్సిఫై చేయడంలో లివర్ ది కీలకమైన పాత్ర. అటువంటి లివర్ మన శరీరాన్ని శుభ్రపరిచి, మన కొవ్వులను, చక్కెరలను నియంత్రించి మన శరీర ఆరోగ్యాన్ని కాపాడుతుంది. లివర్ ఆరోగ్యంగా ఉంచే సీజనల్ పండ్లు లివర్ ఆరోగ్యంగా ఉంటేనే మనిషి ఆరోగ్యంగా ఉంటాడు. అటువంటి లివర్ పనితీరును మెరుగుపరుచుకోవడానికి, లివర్ ఆరోగ్యంగా ఉంచుకోవడానికి కొన్ని రకాల పండ్లు మనకు ఎంతగానో దోహదం చేస్తాయి. ముఖ్యంగా సీజనల్ పండ్లు లివర్ ఫంక్షన్ ను మరింత సమర్థవంతంగా జరిగేలా చేస్తాయి. సీజనల్ పండ్లలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ సమృద్ధిగా ఉండి మన లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. సిట్రస్ పండ్లు ముఖ్యంగా లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే వాటిలో సిట్రస్ పండ్లు ఒకటి. సిట్రస్ పండ్లు లివర్ కు అద్భుతమైనవి గా పనిచేస్తాయి. వీటిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇవి మన శరీరంలోని టాక్సిన్స్ ను బయటకు పంపించడంలో సహాయపడతాయి. నారింజ, బత్తాయి, నిమ్మకాయ వంటి సిట్రస్ పండ్లు లివర్ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఇవి మాత్రమే కాకుండా బెర్రీలు కూడా లివర్ కు ఎంతగానో ఉపయోగపడతాయి. బెర్రీలు, యాపిల్స్ బ్లూ బెర్రీలు, క్రాన్ బెర్రీలు యాంటీ ఆక్సిడెంట్ లతో నిండి ఉండి లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇక ద్రాక్ష పండ్లు కూడా లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. యాపిల్స్ లివర్ ఆరోగ్యాన్ని కాపాడతాయి. యాపిల్స్ లో పెక్టిన్ ఉంటుంది. ఇది మన జీర్ణవ్యవస్థను శుభ్రపరచడానికి సహాయపడుతుంది. మన లివర్ ఫంక్షన్ కు మద్దతు నిస్తుంది కివీలు,బొప్పాయి కివి పండ్లు, బొప్పాయి పండ్లు లివర్ యొక్క పనితీరును మరింత మెరుగు పరుస్తాయి. కాలేయం యొక్క ఆరోగ్యాన్ని కాపాడడానికి ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి. కాలేయ ఆరోగ్యం కోసం ఈ పండ్లను తినడంతో పాటు ఈ పండ్లను స్మూతీలు లేదా జ్యూస్‌లలో కూడా తీసుకోవచ్చు. వాటి పోషక విలువను నిలుపుకోవడానికి వాటిని తాజాగా తినడం చాలా మంచిది. సీజనల్ పండ్లతో లివర్ ఆరోగ్యం మీ ఆహారంలో సీజనల్ పండ్లను చేర్చుకోవడం లివర్ ఆరోగ్యానికి ఎంతో మంచి చేస్తుంది. విటమిన్లు మరియు యాంటీఆక్సిడెంట్లలో సమృద్ధిగా ఉన్న తాజా పండ్లను ఎంపిక చేసుకుని తినడం ద్వారా, మీరు మీ శరీరం యొక్క డిటాక్సిఫికేషన్ ప్రక్రియలను మెరుగుపరచవచ్చు. ఫలితంగా లివర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# ఈ ఒక్క పానీయంతో మీకు సూపర్ ఆరోగ్యం!



మన శరీరాన్ని చల్లబరిచి, మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే పానీయాలలో మజ్జిగ ఒకటి. మజ్జిగ ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తుంది. మజ్జిగ మన శరీరంలో నిర్జలీకరణ ని నివారిస్తుంది. ప్రతిరోజు మజ్జిగ తాగడం వల్ల మన శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. మజ్జిగలో ఉండే ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా మరియు లాక్టిక్ ఆమ్లం జీర్ణక్రియకు ఎంతగానో దోహదం చేస్తాయి. మజ్జిగతో ఆరోగ్య ప్రయోజనాలు మజ్జిగ మన జీవక్రియను పెంచుతాయి. క్రమం తప్పకుండా పేగు కదలికలకు ప్రోత్సాహాన్ని ఇస్తాయి. మజ్జిగ మలబద్ధకాన్ని, కడుపులో తిప్పడం వంటి లక్షణాలను బాగా తగ్గిస్తుంది. మజ్జిగలో క్యాలరీలు మరియు కొవ్వు తక్కువగా ఉండటం వల్ల, బరువు తగ్గాలనుకునే వారు మజ్జిగను ఒక మంచి ఎంపికగా చేసుకోవచ్చు. మన బరువును నియంత్రించడానికి కూడా మంచిగా ఎంతో బాగా ఉపయోగపడుతుంది. మజ్జిగతో డీ హైడ్రేషన్ కు చెక్ మజ్జిగలో నీరు మరియు పొటాషియం అంటే ఎలక్ట్రోలైట్ లు ఉండడం వల్ల ఇవి శరీరంలోని నీటి సమతుల్యతను కాపాడటానికి దోహదం చేస్తాయి. ఫలితంగా శరీరం డీహైడ్రేషన్ కాకుండా మజ్జిగ కాపాడుతుంది. మజ్జిగలో రిబోఫ్లేవిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శక్తిని అందించడంలో సహాయపడుతుంది. ఇది ఇందులో ఉండే అమైనో ఆమ్లాలను నియంత్రిస్తుంది. మజ్జిగ రోజంతా మనల్ని చురుగ్గా ఉండేలా చేస్తుంది. మజ్జిగతో కాలేయ ఆరోగ్యం మజ్జిగలో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఇది రక్తపోటును నియంత్రించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. మజ్జిగ క్యాల్షియం మరియు విటమిన్ డి లకు మంచి మూలం కావడంతో ఎముకలకు మంచి బలాన్ని ఇస్తుంది. మజ్జిగ కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కాలేయం యొక్క మరమ్మతుకు పునరుత్పత్తికి మజ్జిగ సహాయపడుతుంది. మజ్జిగలోని ప్రోబయోటిక్స్ శరీరంలోని హానికరమైన కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో ఎంతగానో సహాయపడతాయి. మజ్జిగతో పేగు ఆరోగ్యం, చర్మ ఆరోగ్యం మజ్జిగ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కడుపులో మంటను తగ్గించి గ్యాస్ట్రిక్ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ ఆరోగ్యకరమైన చర్మాన్ని ప్రోత్సహిస్తుంది. మజ్జిగ వేడి వాతావరణంలో శరీరాన్ని రిఫ్రెష్ చేయడమే కాకుండా శరీరాన్ని చల్లబరిచి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.

# మనిషికి ఒక గంట నిద్ర తక్కువైతే దాన్ని కవర్ చేయడానికి ఎన్ని రోజులు పడుతుందో తెలుసా..?


మన జీవితంలో ఒత్తిడి, పనిభారం, వినోదం వంటి అనేక కారణాల వల్ల నిద్ర వేళలు తప్పడం, తగినంత నిద్ర లేకపోవడం సర్వసాధారణం. అయితే, కేవలం ఒక గంట నిద్ర తక్కువైతే కూడా దాని ప్రభావం శరీరంపై పడుతుంది. ఈ ఒక గంట నిద్ర లేమిని పూర్తిగా భర్తీ చేయడానికి కనీసం నాలుగు రోజుల వరకు పట్టవచ్చని కొన్ని అధ్యయనాలు,



నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకు ఇంత సమయం పడుతుంది? నిద్ర అనేది కేవలం అలసటను తీర్చుకోవడం మాత్రమే కాదు. అది మెదడు పనితీరు, జ్ఞాపకశక్తి, మానసిక స్థితి, రోగనిరోధక శక్తి వంటి అనేక శారీరక, మానసిక ప్రక్రియలకు అత్యవసరం. మనం నిద్రపోయినప్పుడు, మెదడులో రోజువారీ పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, కొత్త సమాచారాన్ని నిక్షిప్తం చేస్తుంది. కేవలం ఒక గంట నిద్ర తగ్గినా, ఈ ప్రక్రియలు సరిగా జరగక, చిన్నపాటి "నిద్ర అప్పు" నోబెల్ ప్రైజ్ కు మద్దతిచ్చిన 24 గంటల్లోనే.. !" ఈ అప్పును తీర్చడానికి మన శరీరం కేవలం ఒక రాత్రి అదనంగా నిద్రపోవడంతో సరిపోదు. మెదడు ,శరీర కణాలు తమ సాధారణ స్థితికి రావడానికి, కోల్పోయిన విశ్రాంతిని తిరిగి పొందడానికి కొన్ని రోజులు పడుతుంది. అందుకే, ఒక రాత్రి నిద్ర తక్కువైతే, మరుసటి రోజు మీరు అలసట, ఏకాగ్రత లోపం, చికాకు వంటి లక్షణాలను అనుభవించవచ్చు. నిద్ర అప్పును ఎలా తగ్గించుకోవాలి? ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, ఒకే సమయానికి నిద్రలేవడం చాలా ముఖ్యం. వారాంతాల్లో కూడా ఈ షెడ్యూల్‌ను పాటిస్తే నిద్ర అప్పు పేరుకుపోకుండా ఉంటుంది.పడకగది చీకటిగా, చల్లగా, నిశ్శబ్దంగా ఉండేలా చూసుకోండి. ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఉండండి.మధ్యాహ్నం 20 నిమిషాల పవర్ నాప్ తీసుకోవడం అలసటను తగ్గించి, రోజంతా చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. అయితే, ఎక్కువసేపు లేదా సాయంత్రం వేళల్లో కునుకు తీయకుండా చూసుకోండి.సాయంత్రం వేళల్లో కెఫీన్, ఆల్కహాల్ తీసుకోవడం నిద్రకు భంగం కలిగిస్తుంది.ఒక గంట నిద్ర లేమి చిన్న విషయంగా అనిపించినా, దాని ప్రభావం మన ఆరోగ్యంపై, రోజువారీ పనితీరుపై గణనీయంగా ఉంటుంది. అందుకే నిద్రకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యం.

# గుండెకు ఆరోగ్యాన్నిచ్చే సీజనల్ ఫ్రూట్స్ ఇవే!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. అటువంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పండ్లు ఎంతో ముఖ్యమైనవి. మనదేశంలో ప్రతి సీజన్లోనూ సీజన్ కు తగ్గట్టుగా కొన్ని పండ్లు వస్తాయి. ప్రతి ఒక్క సీజనల్ ఫ్రూట్ ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలతో ఉంటాయి. ఈ పండ్లు రుచికరంగా ఉండటమే కాకుండా గుండె ఆరోగ్యానికి కూడా తోడ్పడతాయి. వీటిని క్రమం తప్పకుండా తినడం ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడంలో సహాయపడుతుంది. మామిడి పండు వేసవి కాలంలో వచ్చే మామిడిపండు మంచి పోషకాలతో ఉండే సీజనల్ ఫ్రూట్. మామిడిపండు గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. మామిడిపండ్లు మార్చి నుండి జూన్ వరకు లభిస్తాయి. మామిడి పండ్లు విటమిన్ ం , అ లతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా గుండె ఆరోగ్యానికి మద్దతునిస్తాయి. మామిడిపండ్లలో గుండెను నష్టం నుండి రక్షించే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ పండు శీతాకాలంలో వచ్చే దానిమ్మ పండ్లు కూడా గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి.దానిమ్మలు సెప్టెంబర్ నుండి ఫిబ్రవరి వరకు లభిస్తాయి. ఇవి పాలీఫినాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఈ సమ్మేళనాలు రక్తపోటును తగ్గించడం తో పాటుగా కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడతాయి. దానిమ్మలను క్రమం తప్పకుండా తినడం గుండె సంబంధిత ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జామ పండు జామ పండు ప్రస్తుతం సంవత్సరం అంతా మనకు లభిస్తుంది. ముఖ్యంగా చలికాలంలో ఎక్కువగా కాసే జామకాయలలో ఫైబర్ మరియు విటమిన్ అ అధికంగా ఉంటాయి.




# కుబేరా సినిమాపై శేఖర్ కమ్ముల స్పందన ఇలా

దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన 'కుబేరా' చిత్రం శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ధనుష్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. నాగార్జున, జిమ్ సర్భ్ ప్రత్యేక పాత్రల్లో నటించారు. ఈ సినిమా చూసిన అభిమానులు చాలా రోజుల తర్వాత తెలుగులో ఒక మంచి సినిమా వచ్చింది అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఈ సినిమాకు వచ్చిన రెస్పాన్స్ సందర్భంగా చిత్రయూనిట్ నేడు సక్సెస్‌మీట్‌ను ఏర్పాటు చేసింది. మీట్‌లో నాగార్జునతో పాటు దర్శకుడు శేఖర్ కమ్ముల పాల్గొని కుబేరని హిట్ చేసినందుకు ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. అయితే ఈ సినిమా రన్‌టైం (181 నిమిషాలు) ఎక్కువగా ఉందని సోషల్ మీడియాలో కామెంట్లు వినిపిస్తున్న విషయం తెలిసిందే. సినిమా రన్‌టైం కాస్త తగ్గించి ఉంటే బాగుండేదని టాక్ వినిపిస్తుంది. అయితే ఈ విషయంపై తాజాగా స్పందించారు శేఖర్ కమ్ముల. కుబేర రన్‌టైం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ సినిమా కథ అనుకున్నప్పటి నుంచి రియాలిటీకి దగ్గరగా తీయాలి అనుకున్నాం. అందుకే అల తెరకెక్కించాం. ఈ సినిమా రన్‌టైం విషయంలో కామెంట్స్ వినిపిస్తున్న



మాటా నిజమే కానీ. ఎంతవరకు కత్తిరించాలో.. ఎంత చూపించాలి అనేది దర్శకుడికి అతడి టీమ్‌కి తెలియనిది కాదు. అందుకే సినిమాను కత్తిరించకుండా ఉంచాం. అప్పుడే సినిమాకి న్యాయం చేసినట్లు ఉంటుంది. ప్రేక్షకులకు సినిమా నచ్చితే రన్‌టైం గురించి ఆలోచించరంటూ శేఖర్ చెప్పుకోచ్చాడు.

# పెళ్లి తర్వాత మెగా కోడలి మొదటి సినిమా




మెగా కోడలు లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత కొన్ని రోజులు సినిమాలకు బ్రేక్‌నిచ్చిన విషయం తెలిసిందే. 2023లో వరుణ్ తేజ్‌తో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన లావణ్య సుమారు ఏడాదిపాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అయితే పెళ్లి తర్వాత మెగా కోడలిగా రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిపింది. లావణ్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం సతీ లీలావతి(). భీమిలీ కబడ్డీ జట్టు సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న తాతినేని సత్య ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాలపై నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు మేకర్స్. ఈ ఫస్ట్ లుక్‌లో లావణ్య కోపంతో అరుస్తున్నట్లు కనిపిస్తుంది. అయితే మూవీ భార్య భర్తలమధ్య ఉన్న అనుబంధం ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. మలయాళ నటుడు దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తుండగా, సినిమాటోగ్రాఫర్‌గా బినేంద్ర మీనన్, ఎడిటింగ్ బాధ్యతలను సతీష్ సూర్య చేపడుతున్నారు. మరోవైపు లావణ్య- వరుణ్ దంపతులు త్వరలోనే తల్లిదండ్రులం కాబోతున్నట్లు ఇటీవల ప్రకటించారు.



# నా బాడీ నా ఇష్టం : శృతిహాసన్

కమల్ హాసన్ గారాల పట్టి శృతి హాసన్ ఎంత స్ట్రెట్ ఫార్వార్డ్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనకు సంబంధించిన ఏ విషయం అయిన నిర్మొహమాటంగా చెప్పేస్తుంది. మల్టీ టాలెంటెడ్ అయిన శృతి హాసన్ టీనేజ్‌లో ఉన్నప్పుడే సింగర్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత స్వయంగా ఎన్నో ఆల్బమ్‌లను కూడా రూపొందించింది. ఈ క్రమంలోనే 'హే రామ్' అనే చిత్రంలో చిన్న పాత్రతో నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ లక్ అనే హిందీ చిత్రంలో నిపించింది. ఇక, తెలుగులో వచ్చిన 'అనగనగా ఓ ధీరుడు'తో శృతి హీరోయిన్‌గా జర్నీని స్టార్ట్ చేసింది. అయితే పవన్ కళ్యాణ్ సరసన నటించిన గబ్బర్ సింగ్ చిత్రం శృతి హాసన్ ఫేట్‌ని మార్చేసింది అని చెప్పాలి. కుర్ర హీరోలతోనే కాకుండా సీనియర్ హీరోలతో కూడా శృతి హాసన్ సినిమాలు చేస్తుంది. ఆ మధ్య ప్రభాస్‌తో 'సలార్', బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి', చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' మూవీలతో హ్యాట్రిక్ హిట్లు కొట్టింది. త్వరలో సలార్2తో సందడి చేయనుంది. అయితే కెరీర్ పరంగా శృతికి పెద్ద సమస్యలేమి లేవు కాని పర్సనల్ లైఫ్‌లోనే డిస్ట్రబెన్స్ ఎక్కువ అవుతుంది. అప్పట్లో విదేశీ గాయకుడు మైకేల్ కోర్సలేతో డేటింగ్ చేసిన ఈ అమ్మడు అతడిని కమల్ హాసన్‌కు పరిచయం కూడా చేసింది. దాంతో శృతి హాసన్, మైకేల్ కోర్సలే పెళ్లి చేసుకుంటారని అంతా అనుకోగా, కొద్ది రోజులకే వీళ్లు బ్రేకప్ చెప్పుకున్నారు.మైకేల్‌తో విడిపోయిన తర్వాత శృతి హాసన్.. డూడుల్ ఆర్టిస్టు అయిన శాంతను హజారికాతో ప్రేమాయణం కొనసాగించింది. అతడితో ఎంజాయ్ చేసిన ఫొటోలు అన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసేది. అతడితో రొమాంటిక్‌గా గడిపింది. కాని ఎందుకో ఏమో శాంతనుకు శృతి హాసన్ బ్రేకప్ చెప్పేసింది. అయితే తాజాగా శృతి హాసన్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. టీనేజ్ లో ఉన్నప్పుడు నా ముక్కు నాకు నచ్చకపోవడంతో 'సర్జరీ' చేయించుకున్నాను అని తెలిపింది. ఇక ముఖం మరింత అందంగా కనిపించేందుకు పిల్లర్స్ కూడా వాడాను. కొంత మంది వీటిని బయటకి చెప్పుకోవడానికి ఇష్టపడరు. కానీ నేను అలా కాదు నా నాబాడీ నా ఇష్టమన్నారు శృతిహాసన్.



# వరుస సినిమాలతో ప్రియాంక మోహన్ బిజీ



ప్రియాంక మోహన్.. స్టార్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోంది ఈ అమ్మడు. పేరుకు మలయాళ నటినే అయినా పక్కింటమ్మాయిలా కనిపిస్తూ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరవవుతోంది. తన అందం, అభినయంతో టాలీవుడ్ లో క్రమంగా స్టార్ హీరోయిన్ గా ఎదుగుతోంది. కెరీర్ ప్రారంభంలోనే నాని, శర్వానంద్ లాంటి ప్రామిసింగ్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. ఈ అందాల తార ఇప్పుడు ఏకంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసింది. స్టైలిష్ డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తోన్నతెరకెక్కిస్తోన్న ఓజీలో ఈ బ్యూటీనే మెయిన్ హీరోయిన్ గా ఎంపికైంది ప్రియాంక మోహన్. చివరిగా సరిపోదా శనివారంతో బ్లాక్ బస్టర్ మూవీని ఖాతాలో వేసుకుంది ప్రియాంక అరుళ్ మోహన్. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉండే ఆమె రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. మొన్నటివరకు గ్లామర్ డోస్ కు దూరంగా ఉండే ఈ అమ్మడు ఇప్పుడు తన బ్యూటీ ఫుల్ ఫొటోలతో అభిమానులను మెప్పిస్తుంది. 2019లో కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది ప్రియాంక మోహన్. అదే సంవత్సరం న్యాచురల్ స్టార్ నాని 'గ్యాంగ్ లీడర్' సినిమాతో తెలుగు సినిమాకు పరిచయమైందీ అందాల తార. ఆతర్వాత శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించింది. ఆతర్వాత టాలీవుడ్ లో గ్యాప్ ఇచ్చింది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. చీరకట్టులో అందాలు ఒలకబోస్తూ క్రేజీ ఫోటోలను పంచుకుంది.





# నిహారికకు ఇష్టం లేకుండా పెళ్లి చేశాం.. : నాగబాబు

మెగా బ్రదర్ నాగబాబు ప్రస్తుతం ఒక పక్క రాజకీయాలతో బిజీగా ఉన్నా కూడా అప్పుడప్పుడు పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా మారాడు. ఇక చాలా రేర్ గా యూట్యూబ్స్ కి ఇంటర్వ్యూలు ఇచ్చే నాగబాబు తాజాగా ఒక యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన పిల్లల గురించి మాట్లాడాడు. నాగబాబుకు కొడుకు వరుణ్ తేజ్, కూతురు నిహారిక ఉన్నారు. ముకుంద సినిమాతో వరుణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. మంచి వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ వరుణ్ తనకంటూ అభిమానులను సంపాదించుకున్నాడు. ఏడాది క్రితం హీరోయిన్ లావణ్య త్రిపాఠిని వివాహం చేసుకున్న వరుణ్ కొన్నేళ్లుగా మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. ప్రస్తుతం వరుణ్ ఒక కొరియన్ హర్రర్ కథ నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రంలో నటిస్తున్నాడు. నిహారిక కొణిదెల.. మెగా కాంపౌండ్ నుంచి ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఏకైక వారసురాలు. ఒక మనసు సినిమాతో ఆమె టాలీవుడ్ కు పరిచయమైంది. అయితే మొదటి సినిమాతోనే విమర్శలు అందుకున్న నిహారికఆ తరువాత పలు సినిమాల్లో నటించినా కూడా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. అయితే ట్రోలింగ్ గురవుతుంది అనుకున్నారో.. లేక విజయం అందుకోదేమో అనుకున్నారో తెలియదు కానీ, మెగా ఫ్యామిలీ నిహారికకు పెళ్లి చేసేసింది. చిరంజీవి ఫ్రెండ్ కొడుకు అయిన జొన్నలగడ్డ చైతన్యతో నిహారిక వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. నిహారిక – చైతన్య కలకాలం కలిసి ఉంటారు అనుకున్న మెగా ఫ్యాన్స్ కు నిరాశ ఎదురయ్యింది. ఆ జంట విభేదాల వలన విడాకులు తీసుకొని విడిపోయారు. దీంతో నిహారిక మరోసారి ట్రోలింగ్ కు గురైంది. కావాలనే నిహారిక అత్తవారింటిని వదిలేసి వచ్చిందని, పబ్ వివాదం ఆ జంటను వేరు చేసిందని రకరకాలుగా వార్తలు పుట్టుకొచ్చాయి. ఇలాంటివేమీ పట్టించుకోని నిహారిక ప్రస్తుతం నిర్మాతగా మారి మొదటి సినిమాతోనే గద్దర్ అవార్డును సొంతం చేసుకుంది. తాజాగా నాగబాబు తన కూతురు నిహారిక పెళ్లి గురించి మాట్లాడుతూ ..' నిహారిక పెళ్లి విషయంలో మేము పొరపాటు చేసాం. మేము వారిని ప్రోపర్ గా జడ్జ్ చేయలేకపోయాము. వారికి సింక్ అవ్వలేదు. మ్యూచువల్ గా ఇద్దరు విడిపోయారు. ప్రస్తుతం తను ప్రొడక్షన్ హౌస్ స్థాపించి ఇప్పుడిప్పుడే తేరుకుంటుంది. ఏదో ఒకరోజు తను వేరొక అబ్బాయిని కలుస్తుంది. పెళ్లి చేసుకుంటుంది. అంతే. ఈసారి మాత్రమే కాదు నేనెప్పుడూ కూడా పిల్లల విషయాల్లో ఇన్వాల్వ్ అవ్వాలనుకోలేదు.నిహారిక పెళ్లి.. అబ్బాయిని చూపించింది మేమే తప్పు.. ఆమె మద్దతుతో మేము చేయలేదు. మేము చెప్పాము.. ఓకే అన్నట్లు అంతే. ఇష్టంతోనే పెళ్లి చేసుకుంది కానీ, అది తన స్వంత ఇష్టం కాదు. ఇప్పుడు ఒక అబ్బాయి అమ్మాయి కలిసి పెళ్లి చేసుకున్నారు.. వారు జీవితాంతం కలిసి ఉండాలా వద్దా అనేది వాళ్ల జడ్జిమెంట్. వాళ్లు వద్దనుకున్నారు.. విడిపోయారు. నేనెప్పుడూ వారి మధ్య సిమెంట్ వెయ్యడం కానీ, నిప్పు అంటించడం కానీ చేయలేదు. చేయను కూడా. నిహారికకు అడిగాను. ఆమె విడిపోతాను అంది. ఓకే అని చెప్పాను. మర్యాదపూర్వకంగానే విడిపోయారు. ఇప్పుడు తను తన జీవితాన్ని సంతోషంగా గడుపుతుంది' అని చెప్పుకొచ్చాడు.



## టిడిపి పట్టుదలతో గట్టెక్కుతున్న పథకాలు

### ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం ప్రయత్నించే ఛాన్స్

అమరావతి,జూన్23: ఈ యేడాది జూన్ 12తో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంది. ఎన్‌డిఎకు ప్రధాన మద్దతుదారు కావడంతో టిడిపికి మళ్లీ కాలం కలసి వచ్చింది. ఇప్పటికే అనేక రకాలుగా మోడీ చంద్రబాబుకు లొంగినట్లుగా ఉన్నారు. లోకేశ్ వెళ్లినా ఢిల్లీలో మంచి ఆదరణ లభిస్తోంది. విశాఖ స్టీల్, విశ్వాఖ రైల్వే జోన్, అమరావతి, పోలవరం, బనకచర్ల...ఇలా ఒక్కో పథకం గట్టెక్కుతోంది. నిధులు రాబడుతున్నారు. చివరకు విశాఖలో అంతర్జాతీయ యోగా నిర్వహిస్తే మోడీ రాక తప్పలేదు. ఇదో రకంగా ఎపికి బాగా కలసి వచ్చిందనే చెప్పాలి. ఇదే క్రమంలో దివంతంగా ఎన్టీఆర్‌కు భారతరత్నను ప్రకటించడం లోనూ చంద్రబాబు కృషి చేయాలన్న డిమాండ్ వస్తోంది. ఇదే సరైన సమయమని, అంటున్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్ కోసం ఇప్పుడుమరోమారు టిడిపి గట్టిగా పట్టబట్టే అవకాశం ఉంది. ఎందరికో భారతరత్న వస్తున్నా..ఎన్టీఆర్‌కు దక్కడం లేదు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావుకు భారతరత్న ఇవ్వాలని టీడీపీ బలంగా కోరుతోంది. ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ కీలకంగా ఉంది. ఎన్టీఆర్‌కు భారతరత్న సాధించేందుకు టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే దళిత్ ఐకన్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీ రామ్‌కు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ కూడా ఎప్పటి నుంచో ఉంది. గతంలో చాలాసార్లు బీఎస్పీ అధినేత్రి, యూపీ మాజీ సీఎం మాయావతి ఈ డిమాండ్‌ను కేంద్రం ముందుంచారు. అలాగే సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్, వీర్ సావర్కర్, జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయ్ పూలె, ఒడిశా మాజీ సీఎం బీజూ పట్నాయక్ తదితరులు

## విద్యార్థి లక్ష్యాలను అందుకునేలా విద్యా బోధన ఉండాలి!



భీమవరం జూన్ 23 :విద్యార్థి స్పష్టమైన, :అనుకున్న లక్ష్యాలను అందుకునే విధంగా తయారు చేసే విధంగా విద్యారంగంలో విద్యాబోధనలో వినూత్న మార్పులు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని తమిళనాడులోని మధురై త్యాగరాజర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్, డీన్ అకాడమిక్స్ డాక్టర్ ఎస్ భాస్కర్ అన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ ఇన్ ది రివైజ్ ఎన్ బీ ఏ టైర్ వన్ ఫ్రేమ్ వర్క్ పేరిట రెండు రోజులు పాటు నిర్వహించే వర్క్ షాప్ ఆయన సోమవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రాజేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ ఈ విద్యా విధానంలో టీచింగ్ లెర్నింగ్ లో లక్ష్యాలు సాధించే దిశగా మార్పులు జరగాలని స్పష్టంగా పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా విద్యా బోధన ఉంటే విద్యార్థి మరిన్ని ఫలితాలు లక్ష్యాలు సాధించగలరని ఆయన నొక్కి చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళి కృష్ణంరాజు మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు కూడా నూతన అంశాల అధ్యయనం చేసేందుకు ఇటువంటి వర్క్ షాప్ దోహదపడతాయని పేర్కొన్నారు. రెండు రోజులపాటు జరిగే వర్క్ షాప్ లో కళాశాల అన్ని విభాగాలకు చెందిన అధ్యాపక బృందం పాల్గొంటున్నారు.

## మానవీయ దృక్పథంతో అర్జీల పరిష్కారం అత్యంత నాణ్యతతో చేపట్టాలి

### జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం, జూన్ 23 :సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, డి ఆర్ ఓ మొగిలి వెంకటేశ్వర్లు,గ్రామ వార్డు సచివాలయం అధికారి వై దోసిరెడ్డి రెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి శివన్నారాయణ రెడ్డితో కలసి జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు సంబంధించి అర్జీలు పరిష్కారంకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రతీ అర్జీకి చక్కని పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అర్జీని ఆడిటింగు చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని నిర్ణీత సమయం లోపుగానే పరిష్కరించా లన్నారు. అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని, అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను తప్పక వివరించాలన్నారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు ఆన్లైన్ తో పాటు తప్పనిసరిగా డైరీలో కూడా నమోదు చేసుకోవాలని, త్వరితగతిన పరిష్కారంకు అవకాశం కలుగుతుం దన్నారు. ప్రతి అర్జీ పరిష్కారంలో నాణ్యత కనబరచాలని, అర్జీలు రీఓపెన్ లేకుండా అధికారులు అత్యంత శ్రద్ద వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 274 అర్జీలు వచ్చాయి, వాటిలో కొన్ని సమస్యలు ఇలా ఉన్నాయి. భీమవరం నరసయ్య అగ్ర హారం, 5 వార్డు, పార్క్ వీధి వాస్తవ్యులు అర్జీని సమర్పిస్తూ,ఈ వీధిలో సరైన డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు లేకపోవడం వల్ల వర్షపు నీరు రోడ్డుపై నిలిచి పోతోందని దానివల్ల దోమలు బెడద ఎక్కువగా ఉంటుందన్నారు. పలు పర్యాయాలు మున్సిపల్ కార్యాలయానికి ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని,రోడ్డు నిర్మించి డ్రైనేజీ సదుపాయం కల్పించాలని కోరారు.అత్తిలి మండలం, ఈడూరు గ్రామానికి చెందిన ఘంటసాయిబాబు అర్జీ సమర్పిస్తూ తనకు 60 సంవత్సరాలని,షుగర్ వ్యాధి వ్యాధి వల్ల డాక్టర్లు తన ఎడమకాలి వేళ్ళు తొలగించారని, తాను తోపుడు బండిలో పండ్ల వ్యాపారం చేసుకుంటూనన్నారు. అనారోగ్యముతో నడవలేకపోతున్నానని దయచేసి తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరారు.గణపవరం మండలం చిలకంపాడు వాస్తవ్యులు బొడ్డుపల్లి దుర్గాభవాని అర్జీని సమర్పిస్తూ, నా భర్త రోడ్డు ప్రమాదంలో మరణించారని, తనకు ఒక కుమారుడు ఉన్నాడని, తనని, తన కుమారుడను భర్త కుటుంబ సభ్యులు ఇంటి నుంచి గెంటవేశారని, పెద్దల మధ్య సమస్య పెట్టిన పరిష్కారం కాలేదన్నారు.

## ఎన్‌డిఎలో పట్టు పెంచుకుంటున్న టిడిపి

కూడా భారతరత్న రేసులో ఉన్నారు. ఈసారి దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నను ఎవరికి ప్రకటిస్తారన్న అంశంపై ఆసక్తికర చర్చ మొదలయ్యింది. ఎప్పటిలానే పలువురు రాజకీయ ప్రముఖులకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మరికొందరు ప్రముఖుల పేర్లు కూడా భారత రత్న రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రిపబ్లిక్ డే వేళ త్వరలోనే భారత రత్న పురస్కారాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. మరి భారతరత్న పురస్కారం రేసులో ఉన్న ప్రముఖులను పరిశీలిస్తే.. భారత రత్న పురస్కార రేసులో ధివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా, ధివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ముందున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. గత ఏడాది అక్టోబర్ మాసంలో రతన్ టాటా కన్నుమూశారు. ముందు నుంచే ఆయనకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. మరణానంతం ఈ డిమాండ్ మరింత బలపడింది. రతన్ టాటాకు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ మహారాష్ట్ర కేబినెట్ తీర్మానం కూడా చేసింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గత ఏడాది డిసెంబరు 26న కన్నుమూశారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీతో పాటు కొందరు ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు కూడా కోరుతున్నాయి. మన్మోహన్ సింగ్‌కు ఢిల్లీలో స్మృతి స్థల్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనితో పాటు మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇస్తే ఆశ్చర్యపోనక్కర్లేదని ఢిల్లీ వర్గాల సమాచారం. కాంగ్రెస్‌తో సుదీర్ఘ అనుబంధం కలిగిన మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి 2019లో భారత రత్న ఇచ్చిన మోదీ సర్కారు.. 2024లో మాజీ ప్రధాని పీవీ నరసింహరావుకు ఈ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించడం విశేషం. ఈ సారి మూడు లేదా నాలుగురికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. పంద్రాగస్ట్ నాటికి భారతరత్న పేర్లు ప్రకటిస్తారన్న ప్రచారం ఉంది. కాగా గత ఏడాది (2024) ఐదుగురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్, బీజేపీ అగ్రనేత ఎల్కే అద్వానీ, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్ సింగ్ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు భారతరత్న ప్రకటించారు. తొలిసారిగా ఒక సంవత్సరంలో ఎక్కువ మందికి భారతరత్న ప్రకటించడం విశేషం. గతంలో 1999లో నలుగురికి భారత రత్న ప్రదానం చేయడమే ఇప్పటి వరకు గరిష్ఠంగా ఉంది. 1954 నుంచి ఇప్పటి వరకు భారత రత్న పురస్కారం జాబితాలో చోటు దక్కించుకున్న వారి సంఖ్య 53కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఎన్టీఆర్‌కు భారతరత్న లభించేలా టిడిపి పట్టుబట్టే అవకాశం లేకపోలేదు.

## యువతను మోసం చేస్తోన్న కూటమి ప్రభుత్వం

### హామీల అమలులో పూర్తిగా విఫలం

### యువతపోరు కార్యక్రమంలో వైకాపా సీనియర్ల విమర్శలు

శ్రీకాకుళం ,జూన్23: కూటమి ప్రభుత్వం యవతకు మోసం చేస్తోందని, కూటమి హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని వైకాపా నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా పరిషత్ వరకు వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న 'యువత పోరు' కార్యక్రమానికి యువత భారీగా ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి సీదిరి అప్పల రాజు, ఎమ్మెల్సీ కుంబా రవిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. ఎందరో ఉద్యోగులను తొలగించారని, వారందరినీ వెంటనే పునర్నియామకం చేయాలి. తమ హామీలలో 70 శాతం అయినా నెరవేర్చారా..? అంటూ ప్రశ్నించారు. అలాగే ఎమ్మెల్సీ కుంబా రవిబాబు మాట్లాడుతూ.. కూటమి నెరవేర్చలేని హామీలతో ప్రజలను మభ్యపెడుతోంది. 20 లక్షల ఉద్యోగాల ప్రకటన, నిరుద్యోగ భృతి వాగ్దానం అన్ని పూర్తిగా వర్ణనాతీతంగా మోసం. ఫీజు రీయింబర్స్‌మెంట్ లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. చంద్రబాబు ఎప్పుడూ ఎన్నికల హామీలు నెరవేర్చే వ్యక్తి కాదని చరిత్రే చెప్తుతోందన్నారు. అలాగే మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ.. యువతను చంద్రబాబు ఘోరంగా మోసం చేశారు. రాష్ట్రంలో వికృత రాజకీయాలు నడుస్తున్నాయి. జగన్మోహన్ రెడ్డి పర్యటనను తప్పుదోవ పట్టించేందుకు అవాస్తవ ప్రచారం జరుగుతోంది. జగన్ టూర్ అనూహ్యంగా జరిగిందన్న పేరుతో పోలీసుల చేత ఆంక్షలు విధించి, ప్రజల మద్దతును అడ్డుకున్నారు. ఈ చర్యలన్నీ ముందుగా పథకం ప్రకారం రూపొందించిన కుట్ర అన్నారు. జగన్ పై వచ్చిన వీడియోలను టీడీపీ ఐటీ సెల్ తయారు చేసిన క్రియేటెడ్ వీడియోలుగా అభివర్ణించారు. జి? భద్రత కలిగిన నాయకుడికి కనీసం ఎస్కార్ట్ లేకపోవడం, రెండు భిన్నమైన వీడియోల్లో సింగయ్యను ఆటోలో, మరొక వీడియోలో 108లో చూపించడమే దుష్ప్రచారానికి నిదర్శనం. ఇది జగన్‌ను బంధించేందుకు చేస్తున్న రాజకీయ కుట్ర మాత్రమే అని ఆరోపించారు. అలాగే ప్రభుత్వం యోగా పేరుతో వందల కోట్ల వ్యయాన్ని సమర్థించుకుంటూనే, గతంలో 400 కోట్లతో ప్రభుత్వ భవనాలు కట్టడాన్ని దుబారాగా విమర్శించడాన్ని విడ్డూరంగా అభివర్ణించారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు వచ్చింది. గ్రామాలకే వెళ్లే ప్రతినిధులను ప్రశ్నించినా తట్టుకోలేకపోతున్నారు. ప్రభుత్వానికి సమయం దగ్గర పడుతోంది అంటూ హెచ్చరించారు.

## అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం

### యువత సమస్యలపై వైఎస్సార్సీపీ యువత పోరు

### జెసి రాహుల్ కు వినతిపత్రాన్ని అందించిన వైఎస్సార్ సిపి నాయకులు

భీమవరం జూన్ 23 : చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని, ఏడాదికాలంగా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని వైఎస్సార్ సిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చిగురుపాటి సందీప్ అన్నారు. వైఎస్సార్ సిపి యువజన విభాగం ఆధ్వర్యంలో సోమవారం వైఎస్సార్ సిపి యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా విస్సాకోడేరు వంతెన నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. వారు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, ఇంటికొక ఉద్యోగం అన్నారేగాని, ఇవ్వలేదని, ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ మోసం చేశారని, ఒక్కో నిరుద్యోగికి రూ 3 వేల భృతి ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఒక్క ఏడాదిలో నిరుద్యోగ భృతి బకాయిలు రూ 7200 కోట్లు అని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు యువత సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాదిరాజు రామరాజు, కోడె యుగంధర్, కార్యదర్శి బలం శ్రీను, రాష్ట్ర యూత్ జనరల్ సెక్రటరీ సునీల్ వర్మ, జాయింట్ సెక్రటరీ రాజశేఖర రెడ్డి, మానుకొండ ప్రదీప్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ సూర్య, స్టూడెంట్ వింగ్ సెక్రటరీ రాహుల్, చందు, స్టూడెంట్ వింగ్ జిల్లా అధ్యక్షులు అభి వైఎస్సార్ సిపి యువజన విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బి.సి ల అభ్యున్నతికి పెద్ద పీట. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస

### నియోజకవర్గ అభివృద్ధి పనులు సరవేగంగా జరగాలి. ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం, జూన్23 : రాష్ట్రంలో బీసీలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీసీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తోందనీ బి.సి లకు పెద్ద పీట వేస్తుందని ఆవిధంగా నియోజకవర్గం లో మౌలిక సదుపాయాల వసతులు మరియు బి.సి ల విద్యాభివృద్ధి కొరకు ప్రణాళికలు సిద్ధం చేసేందుకై నియోజకవర్గంలో బి.సి హాస్టల్ నిర్మాణం కు ఉన్నత స్థాయి అధికారులతో స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర విప్ , బొలిశెట్టి శ్రీనివాస్ నేడు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయంలో వివిధ అధికారులతో విడివిడిగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సమావేశం అయ్యారు. నియోజవర్గ అభివృద్ధి శరవేగంగా జరగాలని హై స్కూల్ గ్రౌండ్ లో వాకింగ్ ట్రాక్ నిర్మాణం, స్విమ్మింగ్ పూల్ నిర్మాణం , ఇండోర్ స్టేడియం నిర్మాణం తో పాటు తాడేపల్లిగూడెం కి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులు వేగవంతం చేయాలని, స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.విద్యాభివృద్ధి కొరకు నియోజకవర్గంలో ఇటువంటి జూనియర్ కళాశాల అందుబాటులో లేదని ఆర్డిఓ జూనియర్ కాలేజ్ సంబంధించి స్థల సేకరణ చేయాలని ఆయన తెలిపారు. అదేవిధంగా బీసీ స్కూలు హాస్టల్ ప్రైవేటు భవనాలలో కొనసాగడంతో వారికి శాశ్వత భవనం నిర్మించే విధంగా స్థల సేకరణ చేయాలని ఆర్డీవో ,మున్సిపల్ కమిషనర్ తాడేపల్లిగూడెం తాసిల్దార్ సునీల్, పెంటపాడు తాసిల్దార్ కు ఆయన సూచించారు. నియోజకవర్గంలో జరుగుతాయని ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి నెరవేర్చే పనిలో ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఉన్నారని మన నియోజకవర్గంలో పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఆయన చెప్పారు.

## అమరావతిలో పలు సంస్థలకు భూ కేటాయింపులు

### మెదటిపేజీ తరువాయి...

మంత్రులు నారాయణ, భరత్, అధికారులు హాజరయ్యారు.. వర్చువల్ గా ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ హాజరయ్యారు. 16 అంశాలకు గాను 12 అంశాలు మంత్రివర్గ ఉప సంఘంలో ఆమోదం జరిగిందని మంత్రి పొంగూరి నారాయణ వెల్లడించారు.. 2014- 19 కాలంలో రాజధానిలో భూములు కేటాయించిన సంస్థల్లో నాలుగు సంస్థలకి కొనసాగిస్తూ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు.. సెంటర్ బ్యూరో ఆఫ్ ఇన్విసిగేషన్ కు రెండు ఎకరాలు కేటాయింపు కొనసాగిస్తూ ఆమోదం తెలిపినట్లు మంత్రి నారాయణ తెలిపారు.. జుయాలజీకల్ ఆఫ్ సర్వే సంస్థకు రెండు ఎకరాలు కేటాయింపు కొనసాగిస్తూ.. స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ కు ఐదు ఎకరాలు కేటాయింపు కొనసాగిస్తూ.. ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ కు మూడు ఎకరాలు కేటాయింపు కొనసాగిస్తూ.. ఈ నాలుగు సంస్థలకు గతంలో కేటాయించిన భూ కేటాయింపులను రివైజ్ చేసి ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు.. ఇక, 2014- 19లో కేటాయించిన రెండు సంస్థలకు భూ కేటాయింపు లను రద్దు చేశాం. గెయిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అంబికా అగర్బత్తి కి భూ కేటాయింపులు రద్దు చేయగా.. కొత్తగా ఆరు సంస్థలకు భూ కేటాయింపులు చేశాం అన్నారు.. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇన్కమ్ టాక్స్ డిపా÷-టం÷-మెంట్ కు రెండు ఎకరాలు.. ఏపీ గ్రామీణ బ్యాంక్ కు రెండు ఎకరాలు.. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు 0.4 ఎకరాలు.. ఇంటిలిజెన్స్ బ్యూరో కి 0.5 ఎకరాలు. బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ కి 0.5 ఎకరాలు.. బిజెపి పార్టీకి రెండు ఎకరాల చొప్పున కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నాం.. భూములు కేటాయించిన సంస్థలకు టైమ్ లైన్ ప్రకారం నిర్మాణం చేయాలి. 2014- 2019 కాలంలో 130 సంస్థలకు 1270 ఎకరాలు ఇచ్చాం. ఈ సంస్థల్లో కొంతమంది మాత్రమే నిర్మాణాలు చేపట్టారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన మిగిలినవారు ఎవరు నిర్మాణాలకు ముందుకు రాలేదు.. అందరూ భయపడి వెనక్కి వెళ్ళిపోయారని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం ఆడిన మూడుముక్కలాటతో అందరూ భయపడ్డారు.. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో అనేక మంది భూ కేటాయింపులకు అప్లై చేశారని తెలిపారు మంత్రి నారాయణ.. అందులో 64 సంస్థలకు 884 భూ కేటాయింపులకు చేశాం.. ఈరోజు పది సంస్థలకు భూ కేటాయింపులు చేశాం. గతంలో కేటాయించిన సంస్థలకు టైం బాండ్ ముగిసింది. మంత్రివర్గ ఉప సంఘంలో మరోసారి చర్చకు పెట్టి రివైజ్ చేసుకుంటూ వస్తున్నాం. భూములు కేటాయించిన సంస్థలకు నాలుగు నుంచి ఆరు నెలలు సమయం కేటాయించాం.. భూములు కేటాయించిన సంస్థల వద్ద నుంచి ప్రారంభానికి టైం షెడ్యూల్ తీసుకున్నాం. రాబోయే రెండు మూడు నెలల్లో అన్ని సంస్థలు నిర్మాణాలు చేపట్టనున్నాయి. కేటాయించిన సమయంలో నిర్మాణాలు చేపట్టకపోతే భూములు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో పిలిచిన అన్ని టెండర్స్ కు పనులు మొదలయ్యాయి.. ప్రస్తుతం 10,000 మంది పైగా కార్మికులు అమరావతిలో పనిచేస్తున్నారు. వచ్చే నెల చివరి నాటికి 20 వేల మంది కార్మికులు పనిచేయటానికి అందుబాటులోకి వస్తారని మంత్రి నారాయణ వెల్లడించారు..

## డబ్బుంది కదాని బలప్రదర్శనలా

### సింగయ్య మృతికి జగనే కారణం

### పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు విమర్శలు

తిరుపతి,జూన్ 23: పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా ఏటూకూరు బైపాస్ వద్ద చీలి సింగయ్య మృతికి ముమ్మాటికీ జగన్ నిర్లక్ష్యమే కారణమని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. చేసిన తప్పిదానికి క్షమాపణ చెప్పకుండా ఫేక్ వీడియో అని మభ్యపెట్టడం దారుణమని అన్నారు. తిరుపతిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. జగన్ వ్యవహారశైలిపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. మానవత్వం ఉంటే రూ.5 కోట్లో, రూ.10 కోట్లో పరిహారం ఇచ్చి క్షమించమని అడగాలి గానీ, ఐదేళు నిద్రపోయి.. ఇప్పుడు ప్రజా సమస్యలంటూ బయల్దేరడం విడ్డూరంగా ఉందన్నారు. 'జగన్‌వి బలప్రదర్శన, జన సమీకరణ కార్యక్రమాలు తప్ప.. ప్రజల కోసం కాదు. డబ్బుంది, బలముందని జగన్ నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన జనసమీకరణాలకు అనుమతులు ఇవ్వొద్దని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా. ఘటన జరిగిన సమయంలో కారులో ఉన్న వారందర్నీ విచారణకు పిలవాలి. కారు కింద ఓ మనిషి పడిపోయాడని కనీస స్పృహ లేదు. కారులో ఉన్న వాళ్లు అలాగే ముందుకు వెళ్లడం దారుణం. తప్పు జరిగితే ఒప్పుకోకుండా ఫేక్ అంటూ సమర్థించుకుంటారా? జగన్ సైడ్ బోర్డ్ మీద నిలబడి జనాలకు షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆయన పర్యటనకు అనుమతి ఇచ్చింది దాదాపు 5 వాహనాలకే. కానీ, 50 వాహనాల్లో వెళ్లి, సైడ్ బోర్డుపై నిలబడి షేక్ హ్యాండ్ ఇస్తారా? ఇది జగన్ తప్పు కాదా? జగన్‌కి మానవత్వం అనే పదానికి అర్థం తెలియదు. మానవత్వం ఉంటే సింగయ్యను ఆస్పత్రికి ఎందుకు తీసుకెళ్లలేదు. ఆ కుటుంబాన్ని ఇప్పటి వరకు ఎందుకు పరామర్శించలేదు? ఆ కుటుంబానికి జగన్ కనీసం రూ.10 కోట్లు పరిహారం ఇవ్వాలి' అని షర్మిల డిమాండ్ చేశారు.

## పాలనపై అవగాహన ఉంటే గ్రామాభివృద్ధి సులువు

### ఎంపీడీవో ఎం విశ్వనాథ్

తాడేపల్లిగూడెం జూన్ 23: పంచాయతీ పరిపాలనపై సర్పంచులకు పట్టు ఉంటే గ్రామాభివృద్ధి సులభమవుతుందని తాడేపల్లిగూడెం ఎంపీడీవో ఎం.విశ్వనాథ్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో తాడేపల్లిగూడెం పెంటపాడు తణుకు గణపవరం ఇరగవరం అత్తిలి మండలాలకు చెందిన మహిళా సర్పంచులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం డిప్యూటీ ఎంపీడీవో ఎం వెంకటేష్ సర్పంచులకు పరిపాలన పై అవగాహన కల్పించారు.

# మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం

## మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్ మంత్రి ఫారుక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అల్తాఫ్ బాబా



ఇబ్రహీంపట్నం(విజయ సారథి):ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్. సోమవారం నాడు సూఫీ మత గురువులు మరియు హజ్రత్ సయ్యద్ షాబూఖారీ ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా మంత్రి ఫారుక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వక్ఫ్ బోర్డ్ ఆస్తులను కాపాడాలని మంత్రిని కోరారు అల్తాఫ్ బాబా. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించారు అల్తాఫ్ బాబా. అనంతరం మంత్రి ఫారుక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. వారి సంక్షేమానికి బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా వక్ఫ్ బోర్డు భూములు అన్యాకాంతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని.. తెలిపారు. ముస్లింల సంక్షేమానికి సంబంధించిన సలహాలు సూచనలు అందజేయాలని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకులు ఫారూఖ్ షూబ్లి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం ఎమ్మార్వో కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మార్వోకి అందజేశారు. రైతుల భూ సమస్యలకు పరిష్కారం చూపుతామని ఎమ్మార్వో రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, ఎంఈవో రాగన్న పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లోని ఫీజులతోపిడిని అరికట్టాలి

మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం మండలంలోని ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ నాయకుడు థామస్ డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ విగ్రహం నుంచి రాఘవేంద్ర కూడలి మీదుగా ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఫీజుల దోపిడీని అరికట్టాలని నినాదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ విధివిధానాలను పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అలాగే ప్రభుత్వ జీవో ప్రకారం ఆర్ సి సి బిల్డింగులు లేకుండా రేకుల షెడ్డులోనే తరగతి గదులను నిర్వహిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.అలాగే ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ అధిక ధరలకు పుస్తకాలను విక్రయిస్తున్నారు. తద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కాబట్టి అధికారులు ఇప్పటికైనా ప్రభుత్వ విధి విధానాలను అవలంబించని పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం ఎమ్మార్వో రమాదేవి, ఎంఈవో రాగన్నకు వినతి పత్రం అందజేశారు.



# ఏపీయూడబ్ల్యూజే దౌర్జన్యాలను అరికట్టండి

## ప్రెస్‌క్లబ్‌ను అందరిదిగా మార్చేందుకు సహకరించండి
## ప్రెస్‌క్లబ్ పేరు చెప్పి నిధులు దారిమళ్లిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి
## ప్రెస్‌క్లబ్‌లో జరుగుతున్న వ్యవహారాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టండి
## విజయవాడ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందించిన జేఏసీ నేతలు

విజయవాడ(విజయ సారథి):విజయవాడ ప్రెస్ క్లబ్ మాదే అంటూ ప్రెస్ క్లబ్ లోకి వచ్చే వేరే సంఘం జర్నలిస్టులను ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఇబ్బంది పెడుతున్న దృష్ట్యా ప్రెస్ క్లబ్ సాధన సమితి నాయకులు విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు,విజయవాడ డిసిపి ఉదయ రాణి లకు ఫె ఫిర్యాదుర్యాదు చేశారు.విజయవాడ జర్నలిస్టుల సంక్షేమం కోసం అలనాటి సీనియర్ జర్నలిస్టు పెద్దల నేతృత్వంలో జులై 1971లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత కాసు బ్రహ్మానంద రెడ్డి "ప్రెస్ క్లబ్, విజయవాడ" కు శంకుస్థాపన చేశారని, అయితే "ప్రెస్ క్లబ్" మాదే అంటున్న ఏపీయూడబ్ల్యూజే హైదరాబాద్ లో ఏప్రియల్ 1975లో రిజిస్ట్రేషన్ అయినట్టుగా డాక్యుమెంట్స్ కనబడుతున్నాయనీ సిపి దృష్టికి తీసుకెళ్లారు. 1971లో శంకుస్థాపన జరిగిన ప్రెస్ క్లబ్ 1975లో రిజిస్టర్ అయిన ఏపీయూడబ్ల్యూజే కు ఎలా చెందుతుంది, అదేవిధంగా అలనాటి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1995లో ప్రెస్ క్లబ్ పేరు తోనే మొదటి అంతస్తును ప్రారంభించి ఉన్నారనీ, ప్రస్తుతం ప్రెస్ క్లబ్ లో ఉన్న 1971 శిలాఫలకంలో కానీ 1995 శిలాఫలములో కానీ ఎక్కడ కూడా ఏపీయూడబ్ల్యూజే అనుబంధమని ప్రస్తావన రాలేదన్నారు. ఇక ఏపీయూడబ్ల్యూజే చెబుతున్న ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ బేలా 264 / 2018 లో ప్రెస్ క్లబ్ తమ అనుబంధం అంటూ రిజిస్ట్రేషన్ చేసుకున్నారనీ 1971లో శంకుస్థాపన జరిగిన ప్రెస్ క్లబ్ 2018 లో కొంతమంది కలిసి చేసుకున్న రిజిస్ట్రేషన్ ఎలా న్యాయ సమ్మతం అని సాధన సమితి నేతలు కమిషనర్ కు తెలిపారు.ఈ విషయంలో గత రెండు సంవత్సరాల క్రితమే అప్పటి సబ్ కలెక్టర్ గారు నివేదికను కలెక్టర్ కి ఇచ్చి ఉన్నారన్నారు.అయినా ఏపీయూడబ్ల్యూజే నాయకులు కూడా మీ దృష్టికి తీసుకువచ్చారు.కాబట్టి మీరు కూడా దయచేసి నిజానిజాలు నిగ్గు తేల్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ప్రెస్ క్లబ్ ను తమ అదుపులో ఉంచుకున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు విజయవాడ జర్నలిస్టుల సంక్షేమాన్ని మరచి ప్రెస్ క్లబ్ డబ్బును దారి మళ్లించటమే కాక రాష్ట్ర ప్రభుత్వ వివిధ సంస్థలకు భారీగా బకాయి పడ్డారన్నారు.అందులో భాగంగా ఇప్పటికే ఇరిగేషన్ శాఖ వారు కోటి 82 లక్షలకు పైగా కట్టాలని డిమాండ్ నోటీసిస్తూ ప్రెస్ క్లబ్ ను ఖాళీ చేయవలసిందిగా ఇరిగేషన్ శాఖ నోటీస్ ఇచ్చిందన్నారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ నిర్వాహకులుగా ఉన్న వారు వాటర్ టాక్స్ కట్టకపోతే మున్సిపల్ వారు డిస్ కనెక్ట్ చేశారని, అయితే దానిని అనధికారికంగా ఏపీయూడబ్ల్యూజే నేతలు తిరిగి నీటి చౌర్యానికి పాల్పడ్డారని నాలుగు లక్షల 50 వేలు పెనాల్టీని విధిస్తూ మున్సిపల్ వారు నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా "ప్రెస్ క్లబ్ సొంత బిల్డింగ్" కి మాత్రమే ప్రాపర్టీ టాక్స్ మినహాయింపు జీవో వర్తిస్తుండగా వారు యూనియన్ పేరు మీద జర్నలిస్టుల సంక్షేమ మరిచి ప్రెస్ క్లబ్ ఆదాయాన్ని వాడుతున్నారని ప్రెస్ క్లబ్ ఆదాయం దుర్వినియోగం అవుతుందనీ వారు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి వారీ ఆడిటే పెద్ద ఉదాహరణ గా పేర్కొన్నారు.ప్రెస్ క్లబ్ కు 2018 రిజిస్ట్రేషన్ తప్ప దానికి కనీసం బ్యాంక్ ఎకౌంట్ కూడా లేకుండా ప్రెస్ క్లబ్ ఆదాయాన్ని యూనియన్ ఆదాయంగా చూపెట్టుకుంటున్నారన్నారు. ప్రభుత్వ నిధులకు, దాతల ఫండ్స్ కి "ప్రెస్ క్లబ్" అంటూ. జర్నలిస్టుల సంక్షేమం వచ్చేవరకు ఇది యూనియన్ సంబంధించినదని వారు చేస్తున్న వాదనపై విచారణ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ లోకి వారి ఇష్టం లేకపోతే జర్నలిస్టులు వస్తే వారిని దుర్భాషలాటమే కాక బయటకు నెట్టు వేసేన సంఘటనలు ఈ మధ్య జరిగాయనీ వారు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వీటి మీద కూడా విచారణ చేయవలసిందిగా కోరారు. విజయవాడలో దాదాపు 1500 పైగా అక్రిడేటెడ్ జర్నలిస్టులు, మరో 500 వరకు వివిధ కేడర్లలో జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. అయితే ఇప్పుడు ఉన్న ప్రెస్ క్లబ్ కార్యవర్గం కేవలం 122 మందే సభ్యులను, అది కూడా యూనియన్ సభ్యులనే ప్రెస్ క్లబ్ సభ్యులుగా చూపించి కమిటీ ప్రకటించు కున్నారన్నారు. ఆ 122 మందిలో వర్కింగ్ జర్నలిస్టులు అతి తక్కువగా ఉన్నారనీ, గుంటూరు, కర్నూల్ వారిని కూడా విజయవాడ ప్రెస్ క్లబ్ లో సభ్యులుగా చూపెట్టారనీ వారు తెలిపారు. అనేక ప్రముఖ పత్రికలకు,ఛానల్ కు, నిజంగా నడుస్తున్న ప్రాంతీయ పత్రికల మీడియా ప్రతినిధులకు మెంబర్ షిప్ లేదనీ,వారి మెంబర్షిప్ లిస్ట్ మీద కూడా ఎంక్వయిరీ చేసి వర్కింగ్ జర్నలిస్టులో నిర్ధాయించవలసిందిగా కోరారు.దాని పైన మేము అధికారుల దృష్టికి గత మూడు సం. సంవత్సరాల నుంచి తీసుకు వెళ్తూన్నా మని.అందులో భాగంగా సబ్ కలెక్టర్ ఏపీయూడబ్ల్యూజే నాయకుల వద్ద ఏ రకమైన ఆధారాలు లేవు.ఇది అందరూ ప్రెస్ క్లబ్ గా మార్చడం కోసం తగు సూచనలు కలెక్టర్ కి చేసి ఉన్నారన్నారు. కలెక్టర్ గారు గత నెలలో విచారణకు పిలిస్తే ఏపీయూడబ్ల్యూజే నాయకులు హాజరు కాలేదనీ,తిరిగి ఈ నెలలోనే వాయిదా ఉన్నదనీ.ప్రెస్ క్లబ్ ను విజయవాడలో ఉన్న అక్రిడేటెడ్ జర్నలిస్టులందరికి ఉపయుక్తమయ్యే విధంగా, ఏపీయూడబ్ల్యూజే ఆక్రమణ చెర లో ఉన్న "విజయవాడ ప్రెస్ క్లబ్ విజయవాడ జర్నలిస్టులందరి ప్రెస్ క్లబ్ గా నిలబడే విధంగా" మీరు విచారణ చేసి తగు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని ప్రెస్ క్లబ్ అందరిది సాధన సమితి నాయకులు సిపిని కోరారు. సీపీని కలిసిన వారిలో విజయవాడ ప్రెస్ క్లబ్ అందరిదీ సాధన సమితి నాయకులు వీర్ల శ్రీరాం యాదవ్, మహాటివి గాంధీ, కె. ప్రసాద్ బాబు, ఎవివి శ్రీనివాసరావు, కె. నమ్మయ్య, చందన మధు, కాకుమాను వెంకట వేణు, మరీదు ప్రసాద్ బాబు, యామినేని వెంకటరమణ, అంతరాత్మ శ్రీనివాసరావు, తాళ్లూరి అనిల్, ఎన్ ఎస్ ఆర్, పసుపులేటి చైతన్య, ప్రశాంత్, మల్లిఖార్జునరావు, తాడికొండ బాలాజీ, దుర్గం ప్రతాప్, దార్ల ఉదయ్ కుమార్, సాయి, నరసింహారెడ్డి, నాగవరుణ్, బంగార్రాజా, చరణ్, వాసు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# ఆమదాలవలస నియోజకవర్గంలో చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఒకేసారి 39 కుటుంబాలకి సీఎంఆర్ఎఫ్ చెక్కులపంపిణీ

ఆముదాలవలస(విజయ సారథి):గత వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల వ్యవధిలో ఆమదాలవలస నియోజవర్గం లో కనీసం10 లక్షల రూపాయలు కూడా సీఎంఆర్ఎఫ్ విభాగం నుండి నిస్సహాయత కుటుంబాలు ఇవ్వలేదు



గత పాలకులు అయితే కూటమి ప్రభుత్వం వచ్చినా ఏడాది లోనే కోటి 30 లక్షలు రూపాయల దాటి సీఎంఆర్ఎఫ్ విభాగం నుండి నిధులు తెచ్చి బాధిత కుటుంబాలకు చెక్కులు,ఎల్వోసి లు అందించిన గొప్ప నాయకుడు మన కూన రవికుమార్. ఆమదాలవలస నియోజకవర్గం సరుబుజ్జిలి మండలం లోని డకరవలస గ్రామానికి చెందిన కరణం నంద కిషోర్ కుటుంబానికి 2,40,000 రూపాయలు, కొత్తకోట గ్రామానికి చెందిన సోల జ్యోతి కుటుంబానికి 36,000 రూపాయలు ,రొట్టవలస గ్రామానికి చెందిన గుజ్జల సింహాచలం కుటుంబానికి 51,000 రూపాయలు మరియు బెవర రామారావు కుటుంబానికి 57,000 రూపాయలు, షలాంత్రి గ్రామానికి చెందిన యార్లంకి పద్మావతి కుటుంబానికి 95,000 రూపాయలు, సింధువాడ గ్రామానికి చెందిన జనపల వెంకన్న కుటుంబానికి 59,000 రూపాయలు, తెలికిపెంట గ్రామానికి చెందిన వొన్న నరసింగరావు కుటుంబానికి 59,000 రూపాయలు, ఏఎల్ నగరం గ్రామానికి చెందిన బిర్లంగి భాస్కర రావు కుటుంబానికి 1,08,000 రూపాయలు సీఎంఆర్ఎఫ్ విభాగం నుండి లబ్ధిదారులు కుటుంబానికి అందజేసిన ఆమదాలవలస శాసనసభ్యులు, పియుసి చైర్మన్ కూన రవి కుమార్ సతీమణి పొందూరు మాజీ ఎంపీపీ కూన ప్రమీలమ్మ. ఈ కార్యక్రమం లో సరుబుజ్జిలి మండల కూటమి ముఖ్య నాయకులు డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్యం, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నందివాడ గోవిందరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అంబాల రాంబాబు, రొట్ట వలస గ్రామ ఎక్స్ ఎంపీటీసీ తాడెల రమణ పాల్గొన్నారు

# ఆర్భాటంగా పత్తిపాడు మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

.కాకినాడ(విజయ సారథి):కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం లోని హరిహర రిసార్ట్ మండపంలో ఆదివారం సాయంత్రం ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఆర్భాటంగా జరిగింది. శాసనసభ్యురాలు శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు యనమల రామకృష్ణుడు, జగ్గనీపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ డిసిసిబిచైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మరియు జిల్లా ఎన్డీఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు..ముందుగా నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా శంఖవరం మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు బద్ది



రామారావు సతీమణి శ్రీమతి మణి, వైస్ చైర్మన్ గా ప్రత్తిపాడు మండలం వొమ్మంగి గ్రామానికి చెందిన సుంకర సోమరాజు మరియు నియోజవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన 15 మంది ఎన్డీఏ కూటమికి చెందిన నాయకులు పాలకవర్గ సభ్యులు గా ప్రమాణ స్వీకారం చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ప్రతిపాడు మార్కెట్ యార్డ్ కమిటీ రైతులకు నాణ్యమైన సేవలు అందించాలని, రైతుల సమస్యలను పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా మార్కెట్ కమిటీ పని చేయాలన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని, రైతుల కోసం వ్యవసాయ రంగంలో సాంకేతికతను తీసుకొచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని అన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం, పవర్ టిల్లర్స్, రోటోవేటర్స్, స్ప్రేయర్లు, సబ్సిడీపై విత్తనాలు కూటమి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20,000 వారు అకౌంట్లో త్వరలోనే వేస్తుందన్నారు. ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఒక ప్రత్యేకత తీసుకొచ్చే విధంగా పనిచేయాలని పాలకవర్గ సభ్యులకు ఆమె పిలుపునిచ్చారు. మార్కెట్ యార్డ్ కు ఒక శాశ్వత భవనమును నిర్మించాలనే ఆలోచనలో ఉన్నామని ఆమె అన్నారు. మార్కెట్ కమిటీలో మహిళలకు, బీసీలకు, ఎస్సీ ఎస్టీలకు పెద్ద పేట వేసామన్నారు, జనసేన బిజెపి లకు తగిన ప్రాతినిధ్యం ఇచ్చి గౌరవం ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పత్తిపాడు మార్కెట్ కమిటీ కార్యదర్శి విజయ్ కుమార్ అధికపెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# సమాచార శాఖ డీఐపిఆర్వో గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.పురుషోత్తం!



నంద్యాల(విజయ సారథి):సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డీఐపిఆర్వో)గా సిహెచ్. పురుషోత్తం సోమవారం పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లాలో డిపిఆర్ఓ గా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సాధారణ బదలీపై నంద్యాల జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో డీఐపిఆర్వోగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. కార్యాలయంలో అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన డీఐపిఆర్వోకు అభినందనలు తెలియజేశారు.

# మంత్రాలయం మండలంలోని సమస్యలను పరిష్కరించాలని వినతి

మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం మండలంలో స్థానిక సమస్యలు చాలా ఉన్నాయి. వాటిని తక్షణవే పరిష్కరించాలని సిపిఎం పార్టీ మంత్రాలయం మండల కార్యదర్శి హెచ్ జయరాజు అన్నారు. మండలంలో చాలా గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీలు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.వర్షాలు పడితే ప్రతి కాలనీలో చిత్తడి చిత్తడిగా ఉంటుంది. కనీసం ఆయా కాలనీలో గ్రావెల్ వేయడానికి కూడా అధికారులకు మనసు రాకపోవడం బాధాకరమైన విషయం. మండలంలో చాలా గ్రామాల్లో త్రాగడానికినీళ్ళు లేవు ఆయా గ్రామాల వైపు తొంగి చూడని అధికారులు ఉన్నారు .ప్రధానంగా కళ్ళుదేవకుంట



చిలకలదోన గ్రామానికి 10 రోజులకు ఒకసారి నీళ్లు వదులుతున్నారు అంటే బాధాకరమైన విషయం కనీసం వారానికి రెండు సార్లు అయినా నీళ్లు వదలాలి లేకపోతే చాలా ఇబ్బందిగా ఉంటుందని వారు అన్నారు. మండలంలో చాలామందికి ఇంటి స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వము చెప్పినట్టు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం అర్హులైన పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ రమాదేవికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవపుత్ర జి రవి బాబూజీ ఎం వీరేష్ తదితరులు పాల్గొన్నారు

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com